## నేడు యధావిధిగా మీకోసం : కలెక్టర్ నాగరాణి

**విశాలాంధ్ర - భీమవరం** : నేడు కలెక్టరేట్‌లో పీజీఆర్ ఎస్ యధావిధిగా పనిచేస్తుందని, తమ అర్జీల పరిస్థితిని కాల్ సెంటర్ 1100 సేవలను కూడా ప్రజలు వినియోగించుకోవచ్చని కలెక్టర్ నాగరాణి తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సోమవారం ఉదయం 10 గం" నుండి మ.1.30 గం" వరకు ప్రజల నుంచి విజ్ఞప్తులను స్వీకరిస్తామని వివరించారు. ప్రజలు తమ అర్జీదారులు మీకోసం.ఎపి.గవ్.ఇన్‌లో నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని డివిజన్, మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చని సూచించారు.

# విశాలాంధ్ర
## ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలు

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**విశాలాంధ్ర - ఏలూరు** : ప్రజా ఫిర్యాదుల పరిష్కారాన్ని మరింత వేగవంతంగా, ప్రజల దృష్టికి మరింత చేరువ చేయదం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ సేవలను నేడు సోమవారం మండల, డివిజనల్, మున్సిపల్ స్థాయిల్లో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. జిల్లా స్థాయిలో కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో సోమవారం ఉదయం గం.10 నుంచి యధావిధిగా పిజి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. ఇప్పటివరకు జిల్లా స్థాయిలో అమలవుతున్న ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థను ప్రభుత్వం ఇప్పుడు వికేంద్రీకరించిందన్నారు.దీని ద్వారా ప్రజలు తమ ఫిర్యాదులను సమీప మండల, డివిజనల్, లేదా మున్సిపల్ కార్యాలయాల్లో నేరుగా సమర్పించుకోవచ్చన్నారు. ఫిర్యాదు నమోదు, ఫిర్యాదుల స్థితి తదితర సమాచారం తెలుసుకోవాలంట 1100 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయవచ్చున్నారు. ఈ వ్యవస్థ వల్ల ప్రజల సమస్యలు తక్షణమే సంబంధిత అధికారులకు చేరి, సమయానుకూలంగా పరిష్కారమవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు.

# ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యసాధనకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి

### జిల్లా ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్

**విశాలాంధ్ర - తణుకు** : ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష సాధనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, శారీరక దృఢత్వం, మంచి ఆరోగ్యం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రాష్ట్ర విద్యుత్ శాఖ,జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.ఆదివారం తణుకు చిట్టూరి ఇంద్రయ్య ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద తణుకు రన్నర్స్ సొసైటీ భాగస్వామ్యంతో,స్థానిక శాసనసభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన తణుకు రోడ్డు రన్ 10 కె, 5 కె, 3కె కార్యక్రమానికి ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తణుకు రోడ్డు రన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి,జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మీ, తణుకు శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, ఆర్డిఓ ఖతీబ్ కౌసర్ భానో, మున్సిపల్ కమిషనర్ టి.రామ్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా తణుకు రన్నర్స్ సొసైటీ భాగస్వామ్యంతో నేడు తణుకులో ఇంత పెద్ద పెద్ద ఎత్తున తణుకు రోడ్డు రన్ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి సంకల్పించిన ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష సాధనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రతి ఇల్లు, గ్రామం, పట్టణం పరిశుభ్రంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి ఆశయం అన్నారు. ప్రతి ఒక్కరూ కొంత సమయాన్ని శారీరక దృఢత్వం, ఆరోగ్యం కోసం కేటాయించాలన్నారు.జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యం పై దృష్టి పెట్టాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఒక నెలరోజుల పాటు గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతిరోజు యోగా కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా నేడు తణుకు రోడ్ రన్ స్ఫూర్తితో ప్రతిరోజు యువత ఫిట్నెస్ కోసం కొంత సమయాన్ని కేటాయించాలన్నారు. తణుకు,శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ తణుకు పట్టణం క్లీనర్, గ్రీనర్, హెల్దీయర్ గా ఉండటంతోపాటు ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం రెండవసారి నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజలు, రోడ్ రన్ నిర్వాహకులు విశ్వతేజ, సాయిదీప్తి, కృష్ణకిరణ్, వినయ్‌పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇవి ఎప్పటికి పూర్తయ్యేనో...!

### ▸ అసంపూర్తిగా ప్రభుత్వ భవన నిర్మాణాలు

**విశాలాంధ్ర - పోలవరం** : కోట్లాది రూపాయల ప్రజాధనం వెచ్చించి కట్టిన ప్రభుత్వ కార్యాలయాలు నిర్లక్ష్యానికి నిలువుటద్దంలా మిగిలాయి. అదీనూ గిరిజన ప్రాంతాల్లోని కార్యాలయాలే అసంపూర్తిగా మిగలడం గమనార్హం. గిరిజన ప్రజలకు వైద్య సేవలందించే 30 పడకల ఆసుపత్రి, రైతులకు సేవలందించే రైతు సేవా కేంద్రంతోపాటు పలు గ్రామ సచివాలయాలు ప్రభుత్వ తీరును వెక్కిరిస్తున్నాయి. ప్రస్తుతం ఆ భవనాల ఉన్న తీరును చూస్తే ఇవి ఎప్పటికి పూర్తయ్యేనో.. అనే అనుమానం కలుగుతోంది. పోలవరం మండలం పోలవరంలో రూ.3.50 కోట్లతో చేపట్టిన 30 పడకల ఆసుపత్రి, రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయాలు, రూ.21 లక్షలతో చేపట్టిన ఆర్ఎస్‌కేలు, ఇతర ఆరోగ్య కేంద్రాల పురోగతి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. మండలంలోని ఎల్ఎండీ పేట, చేగుంటపల్లి, ఇటుకలకోటకు సంబంధించిన గ్రామ సచివాలయాల నిర్మాణం పూర్తయినా, బిల్లులు చెల్లించలేదంటూ కాంట్రాక్టర్లు ఆ భవనాల నిర్మాణాలను నిలిపివేశారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం ఎంతో చేస్తామంటూ ఊదరగొట్టే పాలకులు, వారి ఆవాస ప్రాంతాల్లోని అభివృద్ధిపై నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుండటంపై నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ఎప్పుడు ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న, ఆ పార్టీ నాయకులను నమ్మి ఓటు వేసిన మా గిరిజన ప్రాంతాలకే అన్యాయం జరుగుతుందంటూ ఆగ్రహిస్తున్నారు. గ్రామ సచివాలయాలను పునరుద్ధరించాలని గిరిజనం కోరుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించి రూ.60 లక్షల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, అధికారులు చెబుతున్నారు. బిల్లులు చెల్లిస్తేగానీ, పనులు మొదలు పెట్టమని కాంట్రాక్టర్ భీష్మించారు. ఇంకా రూ.1.20 కట్లో పనులు చేయవలసి ఉందని, చేసిన పనులకే అప్పులు పాలైపోయామని, మిగతా పని ఎలా చేయాలంటూ కాంట్రాక్టర్లు ప్రశ్నిస్తున్నారని, అసిస్టెంట్ ఇంజనీర్ రామాంజనేయులు తెలిపారు. సచివాలయానికి సంబంధించి చేసినంత వరకు బిల్లుల చెల్లింపునకు ప్రతిపాదనలు పంపించామని, అవి మంజూరయ్యాయో, లేదో తెలియదన్నారు. కొంత మంది కాంట్రాక్టర్లు బిల్లులు అయ్యాక పని చేస్తామని చెబుతున్నారు. మరి కొంతమంది అయితే ఫోన్లు కూడా ఎత్తడం లేదంటూ ఐటీడీఏ అసిస్టెంట్ ఇంజనీర్ హసీనా తెలిపారు.

## 13న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి

**విశాలాంధ్ర - ఏలూరు** : ఈ నెల 13న భూ సమస్యలపై ఏలూరులో జరుగుతున్న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బి కే యం యు) రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు వ్యవసాయ కార్మిక సంఘం కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 9/77 అసైన్డ్ చట్టాన్ని సవరణ చేస్తూ చేసిన నిర్ణయాన్ని రద్దు చేసుకోవాలని, రాష్ట్రంలో నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించాలని, కోనేరు రంగారావు భూ కమిటీ సిఫార్సులు అమలు చేస్తూ భూమిలేని పేదలకు ఒక్కొక్క కుటుంబానికి హెక్టర్ భూమి ఇవ్వాలని కోరుతూ డిసెంబర్ 13న ఏలూరులో బి కే యం యు ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి భూ సదస్సు జరుగుతుందన్నారు. ఏలూరులో జరిగే రాష్ట్ర భూ సదస్సుకు రాష్ట్రం నుండి 350 మంది వ్యవసాయ కార్మిక సంఘ ప్రతినిధులు హాజరవుతున్నారని ఆయన తెలిపారు. సదస్సులో రాష్ట్రస్థాయి భూ సమస్యలతో పాటు ఏలూరు జిల్లాలో పేదల సాగులో ఉన్న మిగులు భూములకు మరియు పోడు భూములకు హక్కు పత్రాలు గురించి, అడవి బంజర్లు పేదలకు పంపిణీ గురించి, వన సంరక్షణ సమితులకు కేటాయించిన భూమిని సమితులలో ఉన్న సభ్యులకు వ్యక్తిగత హక్కుపత్రాలు ఇవ్వాలని కోరుతూ తదితర సమస్యలపై సదస్సులో చర్చించనుననట్టు తెలిపారు. సదస్సుకు ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, ప్రధాన వక్తగా దారి దీపం పత్రికా సంపాదకులు డివివిఎస్ వర్మ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు జల్లి విల్సన్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి సిహెచ్ కోటేశ్వరరావు, ఆవుల శేఖర్, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఆర్ .వెంకట్రావు, బి కే యం యు జాతీయ కార్యవర్గ సభ్యులు బి కేశవరెడ్డి, సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మరియు పలువురు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పాల్గొంటున్నారని బండి వెంకటేశ్వరరావు తెలిపారు.

## అందుబాటులో ఇసుక

**విశాలాంధ్ర - భీమవరం** : ఇసుకకు సంబంధించి ఏదైనా ఇబ్బందులు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్లు 99487-26040, 93914-45753 ఫోన్ చేసి తెలియజేయాలని కలెక్టర్ వర్గాలు వెల్లడించాయి. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో ఉన్న ఇసుక స్టాక్ పాయింట్లలో 80 వేల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటు ఉందని, వినియోగదారులు ఆందోళన చెందవద్దని వారు తెలిపారు. ప్రజలకు ఇసుక అందుబాటులో ఉంచేందుకు ఇంతకు ముందే ఏడు నియోజకవర్గాల్లో ఏడు ఇసుక నిల్వ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా నిర్వహిస్తున్నామని, వీటిలో 1.20 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను అందుబాటులో ఉంచడం జరిగిందని, ఇప్పటివరకు ప్రజలు 40 వేల మెట్రిక్ టన్నుల ఇసుకను మాత్రమే వినియోగించుకున్నారని, ఇంకా సుమారు 80 మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వ ఉందన్నారు. అవసరమైన ప్రజలు ఇసుకను సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు. ఆచంటలో 1,015 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందని, మెట్రిక్ టన్ను ధర రూ.444, భీమవరం 6,193 టన్నులు ఉందని రూ.581, నరసాపురం 2,403 టన్నులు ఉందని రూ.581, పాలకొల్లు 30,513 టన్నులు ఉందని రూ.556, తాడేపల్లిగూడెంలో 34,871 టన్నులు రూ.486, తణుకులో 6,820 టన్నులు రూ.306, ఉండిలో 24,628 మెట్రిక్ టన్నులు, మెట్రిక్ టన్ను ఒకటింటికి రూ.550 చెల్లించి కొనుగోలు చేయవచ్చునని తెలిపారు. ఇసుక అక్రమ నిలువలుపై జిల్లా గనులు భూగర్భ శాఖ, రెవెన్యూ శాఖల సిబ్బంది ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి అపరాధ రుసుము విధించడం జరుగుతుందని వారు హెచ్చరించారు. తాడేపల్లిగూడెం మండలంలో మూడు అక్రమ ఇసుక నిలువలను గుర్తించి రెండు లక్షల రూపాయల అపరాధ రుసుమును విధించడం జరిగిందని, అలాగే 51 అక్రమ ఇసుక రవాణాదారులకు రూ.23,35,000 అపరాధ రుసుమును కూడా విధించారని వారు తెలిపారు.

## ఆక్రమణలు తొలగించాలి: జేసీ

**విశాలాంధ్ర - భీమవరం** : ఆక్రమణలు తొలగింపు విషయములలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ, యాక్షన్ చేయాలని, వీధులను శుభ్రంగా ఉంచాలని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. పట్టణంలో వీరమ్మ పార్కు రైతు బజార్, , కొత్త బస్‌స్టాండ్, రైల్వే జంక్షన్, ప్రకాశం చౌక్, జేపీ రోడ్డు, ప్రాంతాల్లో ఆదివారం జెసి రెవెన్యూ, మున్సిపల్ శాఖ అధికారులతో కలసి సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఫుడ్ కోర్ట్‌లు ఏర్పాటు, ఆక్రమణలు తొలగింపు, పారిశుధ్యం, కూరగాయల ధరలు నియంత్రణ విషయములలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. పార్కు లోపల బాగా అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. పార్కు లోపల ఫుడ్ కోర్టును పరిశీలించి వ్యాపారం ఎలా జరుగుచున్నది ఇంకా బాగా అభివృద్ధి చేయా లని నిర్వాహకులకు సూచించారు. అక్కడే ఉన్న పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడారు పని చేసే సమయంలో గ్లౌజులు, మాస్కులు, ధరించాలని సూచించారు. కొత్త బస్టాండ్ ప్రాంతంలో రోడ్డు మీదకు షెడ్డులు నిర్మించి ఉన్న ఆక్రమణలు వెంటనే తొలగించి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆర్డీవో కె .ప్రవీణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, ఏసిపి ఎం.శ్రీలక్ష్మి, టౌన్ సర్వే ఎస్.రమబాయి, శానిటేషన్ వర్కర్స్ ఉన్నారు.

# సహకార వ్యవస్థతోనే మెరుగైన సమాజం

**విశాలాంధ్ర - నూజివీడు**: అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భంగా సోమవారం నూజివీడులో అమర్ భవన్ సాయంత్రం నాలుగు గంటలకు అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భంగా సహకార సదస్సు నిర్వహిస్తున్నట్లు నూజివీడు విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్రాంచ్ మేనేజర్ యర్ర. శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్ర మానికి విశిష్ట అతిథిగా నూజివీడు సబ్ కలెక్టర్ శ్రీ బొల్లిపల్లి వినుత్న , ముఖ్య అతిథిగా విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ వైస్ చైర్మన్, నాఫ్కాబ్ డైరెక్టర్ చలసాని రాఘవేంద్రరావు తదితరులు పాల్గొం టారని తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహ కార రంగాన్ని విస్తృతం చేయాలనే లక్ష్యంతో ఐక్యరాజ్యసమితి 2025వ సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ప్రకటించిందని, సహకార సంఘాలు మెరుగైన సమాజాన్ని నిర్మిస్తాయి అనే భావనతో ప్రపంచంలో ప్రధాన సమస్యలైన పేదరికం, ఆకలి, ఆర్థిక అసమానతలు, పర్యావరణ పరిరక్షణ వంటి అనేక సవాళ్లను ఎదుర్కోవడానికి సహకార రంగ పాత్రను మరింతమంది ప్రజలకు తెలియజేయాలనేదే ప్రధాన లక్ష్యం అన్నారు. సహకార సూత్రాలు, విలువలు తూచా తప్పకుండా పాటిస్తూ భారతదేశ అర్బన్ బ్యాంకింగ్ రంగంలో ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ నడుస్తుందని ఆయన అన్నారు. విశాఖ పట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నుండి గాని, ఇతర సంస్థల నుండి గాని నిధులు తీసుకోకుండా నడు స్తుందని సహకార చట్టాలను, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నియమ నిబంధనలను పాటిస్తూ పూర్తి స్వయం ప్రతిపత్తితో నడుస్తుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది బంక వెంకట శివశంకర్, నక్క రామకృష్ణ, పొట్టిక అన్నవరం, బొబ్బది శివ గౌరీ నీలిమ పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ప్రభుత్వ ప్రోత్సాహం అభినందనీయం

**విశాలాంధ్ర - ఏలూరు** : దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహం అభినందనీయం అని ఆంధ్రప్రదేశ్ దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా సదస్సులో వక్తలు కొనియాడారు.ఆదివారం ఉదయం ఏలూరు లో కాశి విశ్వేశ్వర కళ్యాణ మండపంలో ఆంధ్రప్రదేశ్ దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా సదస్సు జరిగింది. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య చంటి, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనెగుంట్ల కోటేశ్వరరావు లు మాట్లాడుతూ దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ నందు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతోపాటు 7 వరాలను అమలు చేస్తున్న దని అన్నారు. రాష్ట్రం లో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. స్థానిక సంస్థలలో కో ఆప్షన్ సభ్యులుగా విభిన్న ప్రతిభావంతులను ఎన్నిక చేయాలని నిర్ణయించడం తెలుగు దేశం ప్రభుత్వం గొప్పతనమని అన్నారు. సమాజంలో నిజమైన ప్రతిభా వంతులంటే విభిన్న ప్రతిభావంతులే అని అన్నారు. ఏలూరులో ఏ సమస్య వచ్చినా దివ్యాంగులకు అండగా ఉంటానని ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య భరోసా ఇచ్చారు. ఎ.పి.,డి.ఎ.ఎస్. సి.ఎ.సి., చైర్మన్ జి.నారాయణ స్వామి, దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ మాజీ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రసాద్, విజువల్లి ఎంప్లాయిస్ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు, కమర్షియల్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ జి రవీంద్రబాబు మాట్లాడుతూ విభిన్న ప్రతిభా వంతులకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారందరూ ఉపయోగించుకోవాలన్నారు. దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బండి వెంక టేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు కుందేటి జయ రాజు, ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి పి. కిషోర్ మాట్లాడుతూ దివ్యాంగులు తమ హక్కుల కోసం పోరా డాలని వారి పోరాటాలకు ఏఐటియుసి సం పూర్ణ మద్దతునిస్తుందన్నారు. ఇంకా ఈ సదస్సులో తెలుగుదేశం పార్టీ నాయ కులు చోడే వెంకటరత్నం నాయుడు, విభిన్న ప్రతిభా వంతులు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రెసిడెంట్ చల్లా పార్ధ సారథి, విభిన్న ప్రతిభావంతుల యూత్ అధ్యక్షులు పర్వతనేని గోపి, ఏపీ డి ఎస్ ఎస్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొత్త వీర్రాజు, మహా సంఘటన అధ్యక్షులు సత్యనారా యణ, విజువల్లి చాలెంజుడు ఎంప్లాయిస్ అసోసియేషన్ కే మదన్, దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా కోశాధికారి గెద్దల భూలక్ష్మి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రెడ్డి శ్రీనివాస్ డాంగే, వ్యవసాయ కార్మిక సంఘం పశ్చిమ గోదావరి జిల్లా నాయకులు కలింగ లక్ష్మణ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సదస్సులో ముఖ్య అతిథులను సత్కరించారు.

## హెచ్ఐవి బాధితులతో మానవత్వంతో మెలగాలి : మంత్రి రామానాయుడు

**విశాలాంధ్ర - పాలకొల్లు** : సమాజంలో హెచ్ఐవి బాధితుల పట్ల మానవత్వం, ప్రేమానురాగాలతో మెలగాలని, వారి పట్ల వివక్షత చూపవద్దని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని పాలకొల్లులో లైన్స్ కమ్యూనిటీ హాల్ నందు ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో హెచ్ఐవి బాధితులకు ఉచిత పౌష్టికాహారం, నిత్యవసర సరుకుల బ్యాగులను ఆయన అందిం చిన కార్యక్రమంలో మాట్లాడారు . తన తండ్రి పేరిట ఏర్పాటు చేసిన ధర్మారావు ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు జరిపే అదృష్టం కలిగిందన్నారు. గత 20 సంవత్సరాలుగా హెచ్ఐవి బాధితులు ఆదుకునే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. నేడు హెచ్ఐవి బాధితులు అధైర్యపడవలసిన అవసరం లేదని ప్రణాళికా బద్ధమైన వ్యాయామంతో మంచి పౌష్టికాహారం, మంచి మందులు తీసుకునేలా జీవనం సాగిస్తే ఆరోగ్యవంతంగా మెలుగుతారన్నారు. హెచ్ఐవి బాధితులకు105 రకాల వైద్య సేవలను కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. హెచ్ఐవి బాధి తులకు సేవలందించడంలో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉంద న్నారు. వచ్చే 2030 నాటికి హెచ్ఐవి రహిత రాష్ట్రంగా మార్చేం దుకు కకూటమీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. హెచ్ఐవి బాధితులకు భవిష్యత్తులో ఎటువంటి సాయం అడిగినా చేస్తానని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, బోనం చినబాబు, కర్నేన గౌరు నాయుడు,రోజారమణి, పాముల రజిని కుమార్, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, మామిడి శెట్టి పెద్దిరాజు, పీతల శ్రీనివాస్, పొట్నూరి శ్రీనివాస్, తులా రామలింగేశ్వరరావు, అంగర చిన్న, పాలవలస తులసీరావ్, బిట్టా లక్ష్మీనారాయణ, మేడిశెట్టి కేశవ, ముప్పిరి సత్యనారాయణ, కొట్టం గణేష్, ఆరిమిల్లి చిన్ని, యాపిల్ ప్రెసిడెంట్ శివకృష్ణ, ఏఆర్టి కౌన్సిలర్ ప్రభాకర్, ఐ సి టి సి కౌన్సిలర్ వీ సోమేశ్వరరావు, ఓ ఆర్ డబ్ల్యు లు శేష రాజ్యం, ప్రసాద్ రాజు, నాయుడు, శశికళ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీధర్ కుటుంబానికి ఎమ్మెల్యే చింతమనేని పరామర్శ

**విశాలాంధ్ర - పెదపాడు** : పెదపాడు మండలం ఈనాడు పత్రిక విలేఖరి శ్రీధర్ తల్లి దండమూడి. రత్న మాణిక్యం(70) ఇటీవల స్వర్గస్తులైనారు. ఈ నేపథ్యంలో కృష్ణా జిల్లా బాపులపాడు మండలం వేలేరు గ్రామంలో ఆదివారం ఉదయం జరిగిన సంస్మరణ కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొని మాణిక్యం చిత్ర పటానికి నివాళులు అర్పించారు. అనంతరం శ్రీధర్ కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసారు. కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకుని అందరిని ఎంతో అప్యాయంగా పలకరించారు.

## భూ సదస్సును జయప్రదం చేయండి

### సీపీఐ మండల కన్వీనర్ టీవీఎస్ రాజు

**విశాలాంధ్ర - కామవరపుకోట** : ఈనెల 13వ తేదీ శనివారం ఉదయం గం.10లకు సిపిఐ ఏలూరు జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనంలో రాష్ట్రస్థాయి భూ సదస్సు జరుగుతోందని ఈ సదస్సుకు మండలంలోని బంజరు భూమి సాగుదారులు,వన సంరక్షణ సమితి సభ్యులు సదస్సుకు హాజరు కావాలని సిపిఐ మండల కన్వీనర్ టీవీఎస్ రాజు,వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు గుద్దేటి సత్యనారాయణ, గుమ్మడి లక్ష్మీనారాయణ, ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.ఈ సదస్సుకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య,దారి దీపం ప్రధాన సంపాదకులు డి.వి. ఎస్.వర్మ,హాజరవుతున్నారని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగే ఈ సదస్సులో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ జల్లి జల్లి విల్సన్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్,డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రావు,సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, బి కే యం యు జాతీయ నాయకులు బి కేశవరెడ్డి, పాల్గొంటారని తెలిపారు.

## సమాజ సేవలో విద్యార్థుల పాత్ర కీలకం

**విశాలాంధ్ర - ఏలూరు** : సమాజ సేవలో విద్యార్థుల పాత్ర కేలకం అని ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వంగ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.ఏలూరు సత్రంపాడులోని ఆధిత్య డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో క్లిన్ అంటే నీట్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ వంగ వెంకటేశ్వర రావు,ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కె.హర్ బాబు,ఏవో, వాలంటీర్స్ పాల్గొన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచే లక్ష్యంతో 'క్లీన్ అండ్ నీట్ కార్యక్రమం చేపట్టగా స్వచ్ఛతపై అవగాహన పెంచేందుకు విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు, సత్రంపాడులోని శ్రీకృష్ణ యాదవ్ నగర్ ప్రాంతాలను శుభ్రపరచడంతో పాటు పరిశుభ్రత ప్రాముఖ్యతను వాలంటర్పీ ప్రజలకు తెలియజేశారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఎన్.ఎస్.ఎస్., యూనిట్ వాలంటీర్స్ కి ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు ప్రసంశలు తెలిపారు. సమాజ సేవలో విద్యార్థుల పాత్ర అత్యంత ముఖ్యమని, ఇలాంటి కార్యక్రమాలు యువతలో బాధ్యతా భావాన్ని పెంపొందిస్తాయని ఆయన తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వైసీపీ నాయకుడు మృతి

**విశాలాంధ్ర - లింగపాలెం** : ధర్మాజీగూడెం,కొన్నిజర్ల మార్గం మధ్యలో జరిగిన రోడ్డు ప్రమాదంలో చెన్ను వెంకటేశ్వరరావు(59) మృతి చెందాడు. మృతుడు మోపడ్ పై వస్తుండగా ఈ మార్గంలో రహదారి నిర్మాణ పనులు చేస్తున్న టిప్పర్ ఢీకొంది. దీంతో వెంకటేశ్వరరావు అక్కడికక్కడే మృతి చెందాడు. యాదవ్ సంఘ వైసీపీ విభాగపు నాయకునిగా ఉన్న వెంకటేశ్వర మృతి పై సర్వత్రా ఆందోళన వ్యక్తం అయింది. టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని మృతుని బంధువులు ఆందోళనకు దిగారు.ఈయనకు భార్య,ముగ్గురు కుమార్తెలు, కొడుకు ఉన్నారు. కొడుకు శివ కొనిజర్ల పంచాయతీ వార్డు మెంబర్. వెంకటేశ్వరరావు మృతి వార్త తెలుసుకున్న గ్రామస్తులు,బంధువులు, పార్టీల రహితంగా వైసీపీ, తెదేపా నాయకులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. సంఘటన స్థలానికి చింతలపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రాంతం ధర్మాజీ గూడెం ఎస్ఐ వెంకన్న బాబు చేరుకొని విషయాలను తెలుసుకున్నారు. వెంకటేశ్వర మృతి పై ధర్మాయగూడెం పోలీసులు కేసు నమోదు చేశారు.

## డీఈఓపై చర్యలు తీసుకోవాలి

### ఏఐఎస్ఎఫ్ డిమాండ్

**విశాలాంధ్ర - ఏలూరు** : సెలవు రోజులలో కూడా తరగతులు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోకుండా నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తున్న జిల్లా విద్యాశాఖ అధి కారిపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నగరంలోని ఒకటవ పట్టణ పరిధిలో ఉన్న కేంబ్రిడ్జ్ అనే విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు ఆదివారం సెలవు రోజున కూడా తరగతులు నిర్వహిస్తున్నారని,విద్యార్థినిలు ఏఐఎస్ఎఫ్ నాయకులకు తెలియపరచగా, కేంబ్రిడ్జ్ విద్యసంస్థకు వెళ్లినటువంటి ఏఐఎస్ఎఫ్, నాయకులను అసభ్య పదజాలంతో మాట్లాడుతూ, మాకు జిల్లా విద్యాశాఖ అధికారులు సహకారం ఉంది మీరు ఏం చేసుకుం టారో చేసుకోమంటూ, కేంబ్రిడ్జ్ విద్య సంస్థ చైర్మన్ మాట్లాడుతున్నారని ఆరోపించారు. కేంబ్రిడ్జ్ విద్యాసంస్థకు అసలు ఒక పక్క స్టేట్ సిలబస్ ఉంది అంటూ ఇంకో పక్క సిబిఎస్ సి, సిలబస్ ఉంది అంటూ విద్యార్థులు తల్లితండ్రులను నమ్మిస్తూ విద్యార్థుల తల్లితండ్రుల దగ్గర అధిక ఫిజులు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఒకే స్కూల్ కి రెండు బోర్డ్స్ కి హనుమతులు ఎలా అనుమతులు ఉంటాయని ప్రశ్నించారు.ఈ విషయంపై జిల్లా అధికార యంత్రాంగం పర్యవేక్షణ చేసి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఉచిత వైద్య శిబిరం

**విశాలాంధ్ర - లింగపాలెం**: లింగపాలెం విజ్ఞాన భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు.శిబిరంలో వివిధ వ్యాధులకు సంబంధించి వైద్యులు వైద్య పరీక్షలో నిర్వహించి ఉచి తంగా మందులు అందజేశారు. వైద్య శిబిరంకు వైద్యం కోసం వచ్చే వారికోసం విజ్ఞాన భారతి పాఠశాల యాజమాన్యం బస్సు సౌకర్యం కల్పించారు. సిబి రోడ్లో గుంటూరు లలిత హాస్పిటల్ కి చెందిన వైద్యులు విజయబాబు, శ్రీనివాస్ సాయిశ్రీనివాస్ పాల్గొని వైద్య సేవలు అందించారు.

## డిప్యూటీ ఎంపీడీవోగా శ్యాంప్రసాద్

**విశాలాంధ్ర - కడియం** : పంచాయతీరాజ్ శాఖలో కూటమి ప్రభుత్వం తీసు కొచ్చిన సంస్కరణలలో భాగంగా నూతనంగా ఏర్పా టయిన కడియం మండలం సచివాలయాల (జీఎస్‌డ బ్ల్యూఎస్) డిప్యూటీ ఎంపీడీవోగా సూరంపూడి శ్యాం ప్రసాద్‌ను నియ మించారు. ఈ మేరకు ఆయన ఎంపీడీవో రమేష్‌కు జాయినింగ్ రిపోర్ట్ ఇచ్చారు. ఈయన సర్వీస్ అంతా ఆర్‌డబ్ల్యూఎస్ శాఖలో సాగింది. కొత్తపేట ఆర్‌డబ్ల్యూఎస్ డిఈ కార్యాల యంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ పదోన్న తిపై ఇక్కడకు వచ్చారు. సుదీర్ఘ కాలం పాటు ఈయన రాజమహేం ద్రవరం ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ కార్యక్రమంలో పని చేశారు. ఈ సందర్భంగా శ్యాం ప్రసాద్ మాట్లా డుతూ కడియం మండల పరిధిలో గల 27 గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు ప్రభుత్వం ప్రవేశ పెట్టే సేవలను సక్రమంగా అందించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# విశాలాంధ్ర
# తూర్పుగోదావరి జిల్లా

## కొత్త సారథులు

**విశాలాంధ్ర - దేవరపల్లి** : దేవరపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా దేవరపల్లి గ్రామానికి చెందిన తంగేళ్ల మునీశ్వర రావు ప్రధాన కార్యదర్శిగా దేవరపల్లి గ్రామానికి చెందిన ఉప్పులూరి రామారావు నియమితులయ్యారు ఈ మేరకు గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్ రాజు ఆయన క్యాంపు కార్యాలయంలో ప్రకటన విడుదల చేశారు ఇదేవిధంగా మండల టీడీపీ ఉపాధ్యక్షుడిగా ఎర్రంశెట్టి ముత్యాలరావు (త్యాజంపూడి) బాదంపూడి ఇందిర( ఎర్నగూడెం) మండల కార్యనిర్వాహక కార్యద ర్శులుగా ఎర్రగుల్ల వెంకటేశ్వర రావు (లక్ష్మీపురం) బొల్లం దుర్గా రావు (పల్లంట్ల) అంకెమ్ పెద్ద కాపు (యాద వోలు) మండల కార్యదర్శిగా ముప్పెన సుధీర్ కుమార్ (గౌరీపట్నం) పల్లపాటి రామారావు (చిన్నాయగూడెం) కోశా ధికారిగాకాకర్ల సత్య రామ కృష్ణ( దుద్దుకూరు) , ఇప్పటివరకు మండల టీడీపీ అధ్య క్షునిగా కొనసాగిన అంద్రు అనిల్‌ను డిసిసిబి డైరెక్టర్‌గా నామినేట్ చేసినట్లు నల్లజర్లలోని పార్టీ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది.

## మంత్రిని కలిసిన ఆలయ కమిటీ

**విశాలాంధ్ర - ఉండ్రాజవరం** : మండలం లోని వేలివెన్ను లో పునః నిర్మించనున్న శ్రీ లక్ష్మీ కనకదుర్గ ఆలయానికి సంబంధించి, ఆదివారం రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ను నిడదవోలు, ఆయన కార్యాలయంలో కలిసినట్లు ఆలయ కమిటీ తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ పునః నిర్మాణం విషయం పై, చర్చించి, సలహాలు సంప్రదింపులు జరిపినట్లు తెలిపారు. గ్రామంలోని పూర్వపు సుబ్రహ్మణ్యస్వామి దేవాలయ నిర్మాత, గ్రామానికి చెందిన రాయుడు వెంకన్న బాబు తో కలిసి మంత్రిని సంప్రదించినట్లు వారు తెలిపారు. గ్రామస్తులు, దాతల సహకారంతో కనక దుర్గమ్మ దేవాలయం నిర్మాణం జరుగుతుందని ఆలయ కమిటీ తెలిపారు. ఈ సందర్భంగా సహృదయంతో స్పందించిన మంత్రి దుర్గేష్‌కు ఆలయ కమిటీ కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

**విశాలాంధ్ర - ఉండ్రాజవరం:** దేశానికి మార్గాన్ని నిర్దేశించిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయా లను విద్యార్థి దశ నుండే అమలు చేసేలా ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని సామాజికవేత్త చిర్రా గోపాల్ పిలుపునిచ్చారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండలం లోని మోర్త లో పూలే అంబేద్కర్ బహుజన ఫౌండేషన్ కార్యాలయంలో ఫౌండేషన్ అధ్యక్షులు వై వి రావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్య క్రమంలో ఆయన పాల్గొని, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళు లర్పించారు. అనంతరం పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగం నిర్మాత అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పలకలు, బిస్కెట్లు పంపిణీ చేసినట్లు రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ లీగల్ అడ్వైజర్ ఎం సాంసన్, న్యాయవాదులు మురళి, అంబేద్కర్, భాగ్య రాజు, దళిత మహాసభ నాయకులు చాపల సుబ్బారావు పాల్గొన్నారు.

## శ్రీ శివ సాయి ధామం సేవా సమితి సేవా కార్యక్రమం

**విశాలాంధ్ర - కొవ్వూరు** : సాయం చిన్నదే అయినప్పటికీ సేవ భావంతో అందరికీ సహాయ పడాలనే ఆలోచనతో శివ సాయి దామం సేవా సమితి పనిచేస్తుందని అధ్య క్షులు కసిరెడ్డి సీతారామయ్య అన్నారు. ఆదివారం కొవ్వూరు పట్టణంలోని అగ్నిమాపక కేంద్రం (ఫైర్ స్టేషన్) నందు సిబ్బంది అవసరార్థం, శ్రీ శివ సాయి దామం సేవా సమితి ఆధ్వర్యంలో కూలింగ్ వాటర్ ఫ్రీజర్‌ను అందించారు. ఈ సందర్భంగా శివ సాయి దామం సేవా సమితి అధ్యక్షులు కసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ సహాయం అనేది అనంతప్రాయమని, సమాజంలో అవసరతలను గుర్తించి సేవా భావంతో సహాయ పడాలనే సంకల్పంతో శ్రీ శివ సాయి దామం సేవా సమితి లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలోశ్రీ శివ సాయి దామం సేవా సమితి సభ్యులు రెడ్డి తాతయ్య బాబు, పరిమి రాజేష్, నగళ్లపాటి శ్రీను, సుబ్రహ్మణ్యేశ్వర రావు, ఫైర్ ఆఫీసర్ వేణు, శ్రీ శివ సాయి దామం సేవా సమితి సభ్యులు, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఐటీయూ 18వ జాతీయ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

**విశాలాంధ్ర - కొవ్వూరు** : ఆంధ్ర ప్రదేశ్లో మొదటిసారిగా విశాఖ పట్నంలో జరిగే సెంటర్ ఆఫ్ ఇండి యన్ ట్రేడ్ యూనియన్ సిఐటియు 18వ జాతీయ మహాసభలు జయ ప్రదం చేయాలని కోరుతూ గోడ పత్రికను సిఐటియు జిల్లా అధ్య క్షులు ఎం.సుందర బాబు తూర్పు గోదావరి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మైగాపుల నాగేశ్వరరావు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దుకూరి దొరయ్య సిఐటియు కొవ్వూరు కమిటీ కన్వీనర్ బిరా రవి ఆదివారం కొవ్వూరు సిఐటియు కార్యాలయంలో ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం సుందర్ బాబు మాట్లాడుతూ డిసెంబర్ 31వ తేదీ నుండి జనవరి 4వ తేదీ వరకు ఐదు రోజులపాటు విశాఖపట్నం కేంద్రంగా సిఐటియు జాతీయ మహాసభలు జరగనున్నాయని, ఈ 18వ మహాసభ పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకుని నో ప్లాస్టిక్ నినాదంతో నిర్వహిస్తున్నామని తెలియ జేసారు. ఈ మహాసభలలో ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ, అసంఘటితరంగా కార్మికుల సామాజిక భద్రత, స్కీం వర్కర్ల సమస్యలపై, కనీస వేతనం 26వేలు సాధించేందుకు, కార్మికులను బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్లను తిప్పికొట్టేందుకు, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఉద్యోగ భద్రత, ప్రజల రాజ్యాంగ హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, మహిళల పని భద్రత అంశాలపై మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద, కార్పొరేట్ అనుకూల విధానాలపై చర్చించి, ప్రజలను, కార్మికులను, రైతులను సమీకరించి దేశవ్యాప్త ఐక్య పోరాటాల రూపకల్పన చేయనున్నామని తెలిపారు. జిల్లాలో కార్మిక కుటుంబాలను నేరుగా కలిసి ఈ మహాసభల ప్రాముఖ్య తను వివరించి పోరాటాలకు సిద్ధం చేస్తామని తెలిపారు. 2026 జనవరి 4వ తేదీన విశాఖపట్నం ఆర్కే బీచ్ లో భారీ బహిరంగ సభకు జిల్లా నుండి యావత్ కార్మిక వర్గం తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.

## మానవ జీవనశైలిని మార్చుకోవాలి

శారీరిక దారుఢ్యం, మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం

అనపర్తిలో అటల్ జీ కరాటే టోర్నమెంట్ ప్రారంభంలో ఎమ్మెల్యే నల్లమిల్లి

**విశాలాంధ్ర - అనపర్తి:** మానవ జీవనశైలి మార్చుకోకపోతే ప్రమాదంకర పరిస్థితులు ఉత్పన్నమవుతాయని, మారుతున్న వాతావరణ పరిస్థితులు తట్టుకునేందుకు శారీర కంగా మానసికంగా ఉల్లాసంగా ఉండేందుకు, క్రీడలు దోహదం చేస్తాయని విద్యార్థులు తల్లిదండ్రులు ఇది గమనించి క్రీడల పట్ల కూడా ఆసక్తి కనబరచాలని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. స్థానిక అనపర్తిటీటీడి కళ్యాణ మండపం లో జపాన్ షూటోకాన్ కరాటే-దూ కన్విన్ జుకు ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అటల్ జీ కరాటే టోర్నమెంట్‌ను అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆది వారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం కోసం కృషి చేసిన స్థానిక నాయకులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూనాలుగు ఐదు నెలలుగా నిరంతరం కృషి చేసి ఈ టోర్నమెంట్‌ను విజయ వంతంగా నిర్వహించిన నిర్వాహకులు అభినందనీయులు అన్నారు. అనుకున్న దానికంటే రెట్టింపు సంఖ్యలో విద్యార్థులు పాల్గొనడం, వారి శ్రమకు నిదర్శనం అని తెలిపారు. ఈ కార్యక్ర మానికి ఆర్థికంగా మద్దతు ఇచ్చిన పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి గారి జయంతి (నెల 25) సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని అనపర్తిలో నిర్వహించడం సంతోషకరం" అని అన్నారు. విద్యార్థుల్లో పెరుగుతున్న అనారోగ్యాల గురించి "మారుతున్న జీవన శైలిలో శారీరక, మానసిక ఆరోగ్యం అత్యంత ముఖ్యంఅని డబ్ల్యూహెచ్‌ఓ కూడా శారీరక ధారుడ్యంపై హెచ్చరికలు జారీ చేసిందని అన్నారు. విద్యార్థి దశ నుంచే వ్యాయామం, క్రీడలు తప్పనిసరి" అని సూచించారు."ప్రతీ పాఠశాలలో క్రీడామైదానం ఉండాలనే కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో పాటు, క్రీడా పరికరాల కోసం కూడా నిధులు కేటాయించడం చాలా ఉపయోగకరం" అని అన్నారు. తల్లిదండ్రులు కేవలం మార్కులపైనే దృష్టి పెట్టకుండా, పిల్లల్లో క్రీడా పరమైన అలవాట్లను పెంచేలా లైఫ్‌స్టైల్‌ను మార్చాలని సూచించారు.రాష్ట్రస్థాయి కరాటే టోర్నమెంటును అనపర్తిలో నిర్వహించేందు కు ముందుకొచ్చిన నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలు ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలి

**విశాలాంధ్ర - రాజానగరం** : మహిళలు,యువతులు, కౌమార దశ బాలికలు తమని తాము కాపాడుకుంటూ అన్ని రంగాల్లో ఆత్మస్థైర్యంతో ముందడుగు వెయ్యాలనీ ఐఎస్టిఎస్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రోగ్రాం అధికారి గండేపల్లి శ్రీ లక్ష్మీ అన్నారు. మహిళా సంరక్షణ అనే అంశపై మండలం లోని తూర్పు గాను గూడెం గ్రామంలోనీ ఐఎస్టిఎస్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మండల కేంద్రమైన రాజానగరంలో ఆదివారం ర్యాలీ నిర్వహించారు. సాయిబాబా ఆలయం వద్ద ర్యాలీ చేపట్టి స్తానిక బస్టాండ్, ప్రధాన విధుల్లో ర్యాలీ నిర్వహించారు.అలాగే తూర్పు గానుగూడెం గ్రామ విధుల్లో పర్యటించి మహిళలు సంరక్షణ పట్ల ప్రజలకు అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి గండేపల్లి శ్రీ లక్ష్మీ మాట్లాడుతూ తమ కలశాల ఛైర్మన్ కె.ఉపేంద్ర రెడ్డి,వైస్ ఛైర్పర్సన్ అనూష ఆదేశాలు మేరకు ప్రిన్సిపాల్ డాక్టర్ వై.రాజశ్రీ నేతృత్వంలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో గత వారం రోజులుగా ప్రతి రోజు అనేక కార్యక్రమాలు చేపట్టామని,దీనిలో భాగంగా ప్రమాదాలు నివారణ పై అవగాహన, స్వచ్ఛ భారత్, మొక్కలు నాటడం, మాదకద్రవ్యాల వినియోగం పై అవగాహన, శిరస్త్రాణం పై అవ గాహన, ప్రభుత్వ పాఠశాలల్లో అవగాహన,మహిళలకు ఆత్మస్థై ర్యం కల్పించడం వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం కల్పించా మన్నారు. అనంతరం స్తానిక సచివాలయంలో సర్టిఫికెట్లు గ్రామ సర్పంచ్ కుందేటి ప్రసాద్ చేతులు మీదుగా ఎన్ఎస్ఎస్ వాలంటీ ర్లుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవో ఇక్బాల్, నిర్వాహ కులు ఎం . వెంకట్,ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు దాసరి రేమల్య, జజ్జవరపు సునీత, అనంత దుర్గ భవానీ, ఈడీబిల్లి సాయి శ్రావణి, ఎం. అనంత సత్య లక్ష్మీ కావ్య, ఈదరద దివ్య రత్న మాణిక్యం, పోతముడి మానస విద్యార్థులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా కనకదుర్గమ్మ తీర్థ మహోత్సవం

**విశాలాంధ్ర - రాజానగరం** : మండలంలోని సూర్యారావుపేట, చక్రాద్వార బంధం గ్రామాల మధ్య జాతీయ రహదారిని అనుకుని భక్తులు కోరిన కోర్కెలు తీర్చే చల్లని తల్లిగా, దుర్గమ్మ వెలిసిన ఎశ్రీఆ కనకదు ర్గమ్మ వారి 45వ తీర్థ మహెూత్సవం ఆదివారం కన్నుల పండువగా జరి గింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. దీనిలో భాగంగా భక్తులు, మహిళలు ఉదయం నుంచే ఆలయానికి పోటెత్తారు. అమ్మవారిని దర్శించుకుని భక్తులు వారి మొక్కుబడులు తీర్చుకున్నారు. తీర్థ మహెూత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన కోలాటం, సినీ మ్యూజికల్ నైట్, పౌరాణిక నాటకాలు, బాణాసంచా కాల్పులు చూపరులను ఆకట్టుకు న్నాయి. విద్యుత్ కాంతులతో ఆలయ ప్రాంగణం, రహదార్లు మిరుమిట్లు గొలిపాయి. జాతీయ రహదారిపై ఎటు వంటి ప్రమాదాలు జరగకుండా రాజానగరం సీఐ ఎస్.ప్రసన్న వీరయ్య గౌడ్,ఎస్ఐలు నేతృత్వంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చెయ్యడంతో పాటు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పలు జాగ్రత్తలు చేపట్టారు. మండలంలోని సూర్యారావుపేట, చక్రా ద్వారబంధం గ్రామాల మధ్య వెలిసిన శ్రీ కనకదుర్గమ్మ వారి 45వ తీర్థ మహెూత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ,రుడా ఛైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు కందుల బాబు రాయుడు, ఏపీ లేబర్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్ నీలపాల అరవ రాజు,పార్టీ అధికార ప్రతినిధి నూనె వెంకన్న, వివిధ రాజకీయ పార్టీల నేతలు, పలువురు మండల అధికారులు, రాజకీయ ప్రముఖులు, నాయకులు, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ప్రముఖులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోడ సాని త్రిమూర్తులు, కోట గోవింద్, సోడసాని రామారావు, జనసేన గ్రామ అధ్యక్షులు తోట రామకృష్ణ, కురుముళ్ళ మహేష్, ఆనందాల గోవింద్, మాదబోయిన శ్రీను, సోడసాని శ్రీను, పేపకాయల నాగేశ్వరరావు, కాళ్ళ బుజ్జి, కాళ్ళ శేషు, పిడుగు సురేష్, , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కడియంలో కోటి సంతకాల సేకరణ

**విశాలాంధ్ర - కడియం** : ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేయాలనే నిర్ణ యాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం సాయంత్రం మండల కేంద్రమైన కడియం గ్రామంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నిడదవోలు కొవ్వూరు అబ్జర్వర్ గిరజాల బాబు ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. కడియం గ్రామంలో వంగపండు వారి వీధి, తామెళ్ళ వారి వీధి, మసీద్ వీధి లలో పార్టీ నాయకులు కార్యకర్తలతో ఇంటింటికి వెళ్లి సంతకాల సేకరించారు. ఈకార్యక్రమంలో వంగపండు ప్రసాద్, గుత్తుల రమేష్, దొడ్డా బుజ్జి, పున్నమి రాజు వీర్రాజు, పూడి వీరబ్రహ్మం, చిలుకూరు రామకృష్ణ, తోరాటి గోపి, దామిశెట్టి అశోక్, కడియం గణేష్, తోట సురేష్, శాకా సతీష్, బత్తిన శ్రీధర్, శీరిగినీడి సత్యనారాయణ, కొమ్ము సత్తియ్య, వేములూరి బాస్కరావు తదితరులు పాల్గొన్నారు.

## దుద్దుకూరులో

దేవరపల్లి మండలం దుద్దుకూరులో ఆది వారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దేవరపల్లి మండల శాఖ అధ్యక్షుడు కూచిపూడి సతీష్ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణలో భాగంగాకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైసీపీ అధ్యక్షుడు కూచిపూడి వీర వెంకట సత్యనారాయణ సతీష్ మాట్లాడుతూ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు దేవరపల్లి మండలం దుద్దుకూరులో కోటి సంతకాల సేకరణలో భాగంగాకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుండి మంచి స్పందనలభిస్తోందని సతీష్ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఇంటింటా తిరిగి సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుద్దుకూరు వైసిపి అధ్యక్షుడు పాపోలు కృష్ణారావు , స్థానిక నేతలు నిమ్మగడ్డ కృష్ణారావు, దోనెల్లి జానకిరామ్ కరుటూరి నిత్యానందం, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## విప్పర్తి న్యూటన్‌కు హ్యుమానిటేరియన్ అవార్డు

**విశాలాంధ్ర - నిడదవోలు** : అంతర్జాతీయ సామాజిక వేత్తల దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజమండ్రి లోని ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రక్షణ దళం కార్యలయంలో పాన్ ఇండియన్ సోషియో కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సామాజిక వేత్త డాక్టర్ విప్పర్తి ఐజక్ న్యూటన్ పండుకు హ్యుమానిటేరియన్ 2025 అవార్డును కమాం డెంట్ ఎస్పీ డా. కొండా నరసింహ రావు అందించారు. న్యూటన్ గత మూడు దశాబ్దా లుగా చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను తెలుసుకొని అభినందించారు. ఐజక్ న్యూటన్ నేటి సమాజానికి ఆదర్శమని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రతీఒక్కరూ పాటుపడాలని కోరారు. న్యూటన్ మాట్లాడుతూ ఇప్పటివరకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో 66 అవార్డులు వచ్చాయని హ్యుమానిటేరియన్ అవార్డు రావడం నాకు మరింత భాధ్యత పెంచిందన్నారు. ఈసందర్భంగా యూటీఎఫ్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు పిల్లి జయకర్, తాడిమళ్ళ జడ్పీ హై స్కూల్ ప్రధానోపాధ్యయిని చెరుకూరి పద్మ, సీనియర్ ఉపాధ్యాయులు విప్పర్తి స్వర్ణ కుమారి, ఎం. దేవ సహాయం, డి. ప్రియదర్శిని అభినందించారు.

## ఏఎస్ఓలను మండల స్టాటిస్టికల్ అధికారులుగా మార్చండి

ఉప గణాంక అధికారులకు గెజిటెడ్ హెూదా ఇవ్వండి

రాష్ట్ర సంఘం డిమాండ్

**విశాలాంధ్ర - తాళ్లపూడి** : ఏఎస్ఓ లను మండల స్టాటిస్టికల్ అధికారులుగా మార్చి, ఉప గణాంక అధికారులకు గెజిటెడ్ హెూదా ఇవ్వాలని వెలగపూడిలో జరిగిన అపెస్సా రాష్ట్ర కార్యవర్గ మొదటి సాదారణ సమావేశంలో డిమాండ్ చేశారు. సంఘ అధ్యక్షులు బొడ్డేపల్లి మనోహర్ ఆధ్యక్షతన జరిగిన సమావేశములో ప్రధాన కార్యదర్శి జోడాల వెంకట్ సమావేశమును ప్రారం భిస్తూ ఏఎస్ఓ, డి.వై.ఎస్.ఓల సమస్యల సాధన కోసం తీర్మానాలను చేస్తూ సమావేశములో ప్రస్తావించారు. ముఖ్యాా డైరెక్టర్ ఛాంబర్ లో ఏ.ఎస్. ఓ పేరును మండల ప్లానింగ్ %ఉ% స్టాటిస్టికల్ అధికారిగా మార్చమని మరియు డిప్యూటీ స్టాటిస్టికల్ అధికారిని గెజిటెడ్ చేయమని కోరుతూ రెండు మెమొరాండం లను రాష్ట్ర అధ్యక్షులు మనోహర్,ప్రధాన కార్యదర్శి జోడాల వెంకట్, సహాధ్యక్షులు ఘంటసాల విజయ వెంకటేశ్వర రావు అందించారు. అధ్యక్షులు మనోహర్ మాట్లాడుతూ మన సమస్యల నే అజెండాగా దశాబ్దాల నాటి సమస్యలన్నీ అలానే ఉన్నాయని, అందరి సహాయ సహకారముతో సాధిస్తాం అని అన్నారు. తదుపరి డైరెక్టర్ గోపాల్ అందరికీ ఆమోదయోగ్యమైన సమస్యలను ఆర్థికేతర విషయాలను ముందస్తు సాధనకు ప్రయత్నం చేద్దాం అని అన్నారు. ఈ జనరల్ బాడీ సమావేశం నకు రాష్ట్రం లోని అన్ని జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర అపెస్సా వైస్ ప్రెసిడెంట్స్, జాయింట్ సెక్రటరీ లు,ట్రెజరర్ నాగరాజు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో పేరెంట్స్ టీచర్స్ కమిటీ సమావేశం

**విశాలాంధ్ర - తాళ్లపూడి** : అంబేద్కర్ గురుకుల పాఠశాల న్యూ ఆరుగొల్లు పెద్ద తాడేపల్లి గూడెంలో జరిగిన తల్లిదండ్రులు , ఉపాధ్యాయుల ఆత్మీయ సమా వేశంలో ఏ.పి. సాంఘిక సంక్షేమ గురుకుల పాటశాలల నుండి 19 వ నేషనల్ స్కౌట్స్ అండ్ జంబూరి పోటీలలో పాల్గొని రాష్ట్రానికి అవార్డులను సాధిం చిన వారిని అభినందిస్తూ ఏ.పి గురుకుల పాటశాలల అడిషనల్ కార్యదర్శి చేతులు మీదుగా పేరెంట్స్ టీచర్స్ కమిటీ సమావేశాల్లో సర్టిఫికెట్లని అందచేసారు. ఈ సమావేశానికి సభా అధ్యక్షులు గా ప్రిన్సిపాల్ బి రాజారావు, విద్యా కమిటీ చైర్మన్ కే.ప్రకాష్, హాజరు కాగా, అవార్డులు సాధించిన విద్యార్థుల తల్లి తండ్రులను సైతం సన్మానించడం పట్ల తల్లి తండ్రులు ఎనలేని ఆనందం వ్యక్త పరచారు. ఆరుగోలను స్కూల్లో అవార్డు అందుకున్న తన కుమారుడు గుమ్మడి శ్రీహర్ష తో పాటు తనను సత్కరించిన ఈ సందర్భంలో న్యూ ఆరుగోలను అంబెద్కర్ గురుకుల పాఠశాల ప్రతి నిధులకు గుమ్మడి శేఖర్ ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**విశాలాంధ్ర - కడియం** : కడియం మండలం, జేగురుపాడు గ్రామంలో బైబిల్ మిషన్ ( గుంటూరు హెచ్‌ఓ) ఆధ్వర్యంలో బెత్లెహేము స్త్రీల క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ యాదల సతీష్ చంద్ర స్టాలిన్ పాల్గొన్నారు. బైబిల్ వాక్యో పదేశం కె ప్రసన్న కుమారి చేశారు. బైబిల్ మిషన్ సెక్రటరీ కె ఎస్తేరు దేవదాస్ క్రిస్మస్ గ్రీటింగ్స్ ఇచ్చారు. స్త్రీల క్రిస్మస్ కన్వీనర్ సాకా శాంతకుమారి, సంఘ పాస్టర్ డాక్టర్ రెవ సాకా మహిమ రాజు ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సన్నిధి స్త్రీలు, సంఘ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంతా మా ఇష్టం..!

- కుక్కునూరులో బెల్టు జోరు
- ఊరూరా వెలసిన షాపులు
- పట్టించుకోని అధికారులు

**విశాలాంధ్ర - కుక్కునూరు** : మా వ్యాపారం.. మా ఇష్టం.. అడిగేవారు లేకుంటే అంతా మాఇష్టం అన్నట్టు వ్యవహరిస్తున్నారు. కుక్కునూరు మండలంలోని మద్యం దుకాణాల వ్యాపారులు. మండల వ్యాప్తంగా బెల్టు జోరు యథేచ్ఛగా సాగుతుంది. ప్రతి గ్రామంలో వీధికొక బెల్టు దుకాణం పుట్ట గొడుగుల్లా పుట్టుకొచ్చాయి. బెల్టు దందా అరికట్టాల్సిన సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారుల కనుసన్నల్లోనే ఈ వ్యవహారం జరుగుతుందనే సర్వత్రా విమర్శలు వెల్లువెత్తున్నాయి.లెసైన్సు ఉన్న కుక్కునూరు, ఉప్పేరు మద్యం దుకాణాల మద్యం మండలంలో ఏరులై పారుతుంది. అనధికారికంగా నిబంధనలకు విరుద్ధంగా బెల్టు దుకాణాలను వ్యాపారులు నడుపుతున్నారు.చిన్న చిన్న బడ్డీలు ,కిరాణా షాపులు,హెూటళ్లు, పాన్ దుకాణాల మాటున ఆయా వ్యాపారులు బెల్టు దుకాణాన్ని కూడా విచ్చలవిడిగా సాగిస్తున్నారు. వాడవాడలా బెల్టు మాఫియా మూడు క్వార్టర్లు..ఆరు బీర్లుగా మంచి లాభసాటిగా వర్ధిల్లుతుంది. వ్యాపా రులు ఆడిందే ఆటగా పాడిందే పాటగా బెల్టు వ్యాపారాన్ని నడుపుతున్నారు. కాగా బెల్టును నియంత్రించాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు కిమ్మనక పోవడంపై ఘాటుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. మందు బాబులు వ్యస నాన్ని ఆసరగా చేసుకొని వ్యాపారులు బెల్టు దుకా ణాలను 24 గంటలు తెరిచి మద్యం విక్రయి స్తున్నట్టు తెలుస్తోంది. కాగా బెల్టు దుకాణాల్లో కూడా స్వల్ప గొడవలు చోటుచేస్తున్నట్టు సమాచారం. బెల్టు దుకాణాల్లో ఎల్లవేళలా మద్యం అందుబాటులో ఉండటంతో పేద, సామాన్య వర్గాలకు చెందిన మందు బాబులు ఆయా దుకాణాల వద్ద తెల్లవారు జామునే మందు కోసం ప్రత్యక్ష మవుతున్నారు. దీంతో అనారోగ్యంతో పాటు ఆర్థికంగా నష్టపోతున్నారు. కాగా గ్రామాల్లో బెల్టు దుకాణాలను వ్యాపారులు ఏర్పాటు చేయడంతో ఇబ్బంది కలుగుతుందని పలువురు వాపోతున్నారు. సంబంధిత అధికారులు దృష్టి సారించి అనధికారికంగా సాగిస్తున్న బెల్టు దందాకు చెక్ పెట్టి వ్యాపారులపై కఠిన చర్యల తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## 1100 సేవలను వినియోగించుకోండి : కలెక్టర్

### 8న కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**విశాలాంధ్ర-కాకినాడ :** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం డిసెంబర్ 8న యధావిధిగా జరుగుతుందని, ఈ కార్యక్రమంలో దాఖలైన అర్జీల పురోగతి, తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయిలో పీజీఆర్ఎస్ కార్యక్రమం డిసెంబర్ 8, సోమవారం ఉదయం 10 గంటల నుంచి 1 గంట వరకు కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో నిర్వహించ బడుతుందన్నారు. పీజీఆర్ఎస్‌కి రాలేని అర్జీదారులు వారి యొక్క అర్జీలు Meekosam.ap.gov.in వెబ్‌సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చ న్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# విశాలాంధ్ర
# గోదావరి
## కాకినాడ జిల్లా

## 12న సదస్సును జయప్రదం చేయండి

### ఏపీ బిల్డింగ్ & కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ పిలుపు

**విశాలాంధ్ర - కాకినాడ :** కాకినాడ జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం కార్మికుల సమస్యలపై నెలవారి సమావేశం కాకినాడలో స్థానిక వీర్ కమల్ థియేటర్ వద్ద టీ అన్నవరం అధ్యక్షతన ఆదివారం ఉదయం జరిగింది. ఈ సమా వేశానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ మరియు కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. అన్నవరం మాట్లాడుతూ ప్రతినెల మొదటి ఆదివారం వీర్ థియేటర్ వద్ద నిర్మాణ కార్మి కుల సమావేశం జరుగుతుందని, ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో భవన నిర్మాణ కార్మికులు సభ్యులుగా చేరాలని, నమోదు చేయించుకున్న గుర్తింపు కార్డు పొందిన ప్రతి కార్మికుడు తమ కార్డును రెన్యువల్ చేయించుకోవాలని, పథకాలు అమలు అయ్యేసరికి కార్డులు రెన్యువల్ లేకపోతే పథకాలు వర్తించవని ఆయన అన్నారు. ఈ సందర్భంగా తోకల ప్రసాద్ మాట్లాడుతూ కన్‌స్ట్రక్షన్ రంగం అనేది చాలా కీలకమైనదని, భవన నిర్మాణ కార్మికులు నిర్మాణాలు చేపట్టేటప్పుడు అనేక ప్రమాదాలు జరుగుతుంటాయని, ఈ నిర్మాణ కట్టడాల్లో పనిచేస్తున్న భవన నిర్మాణ కార్మికులు కొన్ని సందర్భాల్లో ప్రాణాలు కోల్పోతు న్నారని, కుటుంబాన్ని పోషించే యజ మాని మృతి చెందడంతో కుటుంబం చిన్న భిన్నం అవుతుందని, పిల్లల చదువులు, పెళ్లిళులాంటి కార్యక్ర మాలు చేయుటకు ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్నాయని ఆయన అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు భరోసాగా ఉండేందుకే 1996లో భవన నిర్మాణ కార్మికులకు చట్టం ఏర్పడిందని. ఈ చట్టం 2009 నుండి అమలైందని, భవన నిర్మాణ కార్మికులకు పథకాలు అప్పటి నుండి ప్రభుత్వాలు పథకాల మంజూరు చేయడం జరిగింది. లేబర్ సెస్ ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుకు జమ చేసే వారిని మొదట్లో లేబర్ మాన్యువల్ పద్ధతిలో లేబర్ అధికారులు లేబర్ చేసిన వసూలు చేసే వారిని, ప్రస్తుతం లేబర్ సెస్ డిపిఎంఎస్ (డెవలప్మెంట్ పర్మిషన్ మేనేజ్మెంట్ సిస్టం) ద్వారా ఇంజనీర్స్, బిల్డర్స్, వ్యాపారవేత్తలు, కాంట్రాక్టర్లు చెల్లింపులు చేస్తున్నారని, ఈ నిధులు ఎవరు ఖాతాలోకి వెళ్తున్నాయో తెలియడం లేదని, గత ప్రభుత్వం పార్టీ కార్యకలాపాల కొరకు పూర్తిగా ఈ నిధులు దుర్వినియోగించి దోచుకుం దని, ఈ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అయినా లేబర్‌సెస్ నిధులు దోచుకోవడం ఆపాలని, భవన నిర్మాణ కార్మికులకు పథకాలు అమలు చేయాలన్నారు. భవన నిర్మాణ కార్మికులకు కాకి నాడలో డిసెంబర్ 12న జరిగే సదస్సును జయప్రదం చేయాలని, ఈ సదస్సుకు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఉన్న భవన నిర్మాణ కార్మికులు తాపీ మేస్త్రీలు, ఎలక్ట్రిషన్లు, పెయిం టర్లు, కార్పెంటర్లు, టైల్స్, మార్బుల్స్, గ్రానైట్స్, వెల్డర్స్, ప్లంబర్, మట్టి పని చేయు వారు తదితర రంగాల కార్మికులు తరలిరావాలని, సంక్షేమ బోర్డు పథకాలు అమలుకై ఐక్యంగా పోరాడదాం అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు పెద్దిరెడ్డి త్రిమూర్తులు, రమణ, నమ్మి బాలకృష్ణ, శ్రీనివాస్, యేసు, తోట శ్రీనివాస్, రామకృష్ణ, చిన్న, కృష్ణ, తదితరుల యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం

### "డ్రగ్స్ వద్దు బ్రో - సైకిల్ తొక్కు బ్రో" అవగాహన కార్యక్రమం

**విశాలాంధ్ర-కాకినాడ :** "ఫిట్ ఇండియా" ఈగల్ (ఎలైట్ ఆంటీ నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా అండ్ ఫోర్స్ మెంట్) కార్యక్రమ స్ఫూర్తితో మాదక ద్రవ్య లేని సమాజ నిర్మాణమే "సంకల్పం (కాకినాడ జిల్లా పోలీస్)"గా మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించడానికి సైకిల్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. కాకినాడ ఎఆర్ గ్రౌండ్స్ నుండి బాలాజీ చెరువు వరకు ఒక ప్రవాహంలా సాగిన ఈ "డ్రగ్స్ వద్దు బ్రో-సైకిల్ తొక్కు బ్రో" సైకిల్ ర్యాలీ కార్యక్రమం ప్రజలందరికీ మాదక ద్రవ్యాల దుష్ప్రభావాల గురించి ఒక మేల్కొలుపులా సాగింది. పెద్ద ఎత్తున విద్యా ర్థులు, ప్రజలు, సైక్లిస్టులు, పోలీసులు సుమారు 800 మంది ఈ ర్యాలీలో పాల్గొనగా కాకినాడ ప్రజల దారి పొడుగునా అర్షధ్వానాలతో స్వాగతం పలికారు. "అవగా హనతో మాదక ద్రవ్యాలను అంతమొందిద్దాం" అనే స్వీయ "సంకల్పం"తో కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఐపీఎస్ ప్రతిజ్ఞ పూనుతూ కాకినాడ జిల్లాను మాదక ద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రజల్లో మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాల గురించి తెలిపేందుకు "డ్రగ్స్ వద్దు బ్రో-సైకిల్ తొక్కు బ్రో" అనే అవగా హన కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశ నిర్మాణంలో యువత పాత్ర ఎంతో కీలకమని, అటువంటి యువత శక్తిని నిర్వీర్యం చేసే కుట్రలో బాగంగా దాయాది దేశాలు ఈ మాదక ద్రవ్య మహమ్మారిని ఉసిగొల్పుతున్నాయని, ఈ విషయాన్ని ప్రజలు గ్రహించాలని కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఐపీఎస్ సూచించారు. గౌరవ ప్రధాన మంత్రి ఫిట్ ఇండియా ఉద్యమంలో బాగంగా ప్రజలు ఫిట్‌గా ఉండాలంటే సైకిల్ త్రొక్కాలని పిలుపునిచ్చారన్నారు. ఎవరైనా గంజాయి వినియోగం, విక్రయం మరియు సరఫరా వంటి చట్ట వ్యతిరేక కార్యకలా పాలలో పాల్గొంటే వెంటనే 1972 టోల్ ఫ్రీ నెంబర్‌కి గాని, డయల్ 112 నంబర్‌కి గాని, స్థానిక పోలీస్ వారి దృష్టికి గానీ తీసుకురావాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పోలీస్ అధికారులు సూచించారు. ఈ "డ్రగ్స్ వద్దు బ్రో-సైకిల్ తొక్కు బ్రో" కార్యక్రమానికి ప్రజల నుండి, విద్యార్థుల నుండి, సమాజహితుల నుండి విశేష స్పందన వచ్చింది. కార్యక్రమానికి ఏఆర్ అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, కాకినాడ సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ అండ్ ఏఎస్‌పి మనీష్ దేవరాజ్ పాటిల్ ఐపీఎస్, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి కేవీ సత్యనారాయణ, ఏఆర్డిఎస్పి వి శ్రీహరి, కాకినాడ సిటీ సిఐలు, ఎస్సైలు, సిబ్బంది, ఆర్మ్ రిజర్వ్ సిబ్బంది, హెూంగార్డ్స్ పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

**విశాలాంధ్ర-సామర్లకోట :** సామర్లకోట మండలం హుస్సేన్ పురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు చల్లా బుజ్జి ఆధ్వర్యంలో శ్రీ కిరణ్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ వారిచే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ నేత్ర వైద్య శిబిరాన్ని డీసీసీబీ చైర్మన్ తుమ్మలబాబు, పెద్దాపురం నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప తనయుడు నిమ్మకాయల రంగనాగ్‌లు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చల్లా బుజ్జి ఆధ్వర్యంలో ప్రతి ఏడాది కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయ డం హర్షనీయమని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ హుస్సేన్ పురం గ్రామాన్ని చల్ల బుజ్జి అభివృద్ధి చేస్తున్నారని వారు కొనియాడారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి హుస్సేన్‌పురం గ్రామ పరిసరాల ప్రజలు 120 మంది హాజరు కాగా వారికి పరీక్షలు నిర్వహించి 30 మందికి ఉచిత ఆపరేషన్ చేసేందుకు సిఫారసు చేసి కిరణ్ కంటి ఆసుపత్రికి మరి కొంతమందికి కళ్ళజోళ్ళు, మందులు అందించేందుకు ఏర్పాటు చేశారు. యువత, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## దుప్పట్లు పంపిణీ

**విశాలాంధ్ర - కరప :** కరప గ్రామంలో 200 మంది నిరుపేదలకు వృద్ధులు, వితంతువులకు చలికాలంలో కప్పుకునేందుకు దుప్పట్లు పంపిణీ చేశారు. మానవసేవయే మాధవ సేవగా భావించి కరప గ్రామం రెడ్డి వీరభద్రరావు కుమారుడు రెడ్డి గంగరాజు 8 సంవత్సరాలుగా తనకొచ్చిన జీతం నుండి కొంత మొత్తాన్ని కేటాయి ంచి ప్రతి సంవత్సరం నిరుపేదలకు దుప్పట్లు, పంచులు, అందిస్తున్నారు. వృద్ధులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రెడ్డి గంగ రాజు మాట్లాడుతూ సొంత లాభం కొంత మానుకుని పొరుగు వానికి సాయ పడవోయ్ దేశమంటే మట్టి కాదు దేశమంటే మనుషులోయ్ అని కవి చెప్పిన పద్యాన్ని తను విద్యనభ్యసించిన నాడు నేర్చుకున్నానని అదే ఆదర్శంగా పనిచేయాలని అనుకుని గత ఎనిమిదేళ్లగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిరణ్ జైన్, మయూరి జైన్, పురుషోత్తం సుతార్, ఏ గుప్తాడు సహకరించిన దాతలుగా పేర్కొన్నారు.

## భగవద్గీత పోటీలకు విశేషస్పందన

**విశాలాంధ్ర-కాకినాడ :** ఆధునిక భారతీయ భాషలకు మూలమైన సంస్కృతం పై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు విశ్వహిందు పరిషత్ భగవద్గీతపై ప్రఖండ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఆదివారం స్థానిక గిల్డ్ అఫ్ సర్వీస్ పాఠశాల నందు కాకినాడలో పలు విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులకు గీత శ్లోకాల ప్రఖండ నిర్వహించి విజేతలకు బహుమతుల అందచేశారు. విశ్వహిందు పరిషత్ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు రవిశంకర్ పట్నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బిజెపి సీనియర్ నేత రాష్ట్ర భవన నిర్మాణ కమిటీ సభ్యులు ఇంజనీర్ గట్టి సత్యనారాయణ ముఖ్య అతిధిగా హాజరయ్యి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా గట్టి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థి దశలోని ప్రతీ ఒక్కరు మన దేశ సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. భగవద్గీత ప్రతీ మనిషికి జీవిత విలువను, కర్మ, ధర్మం, మోక్షం వంటి ప్రశ్నలకు సమాధానం ఇస్తుందని పేర్కొన్నారు. 2047 నాటికి భారత్‌ను ప్రపంచానికి విశ్వగురువుగా తీర్చిదిద్దాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రణాళికబద్ధంగా ముందుకు వెళుతున్నారని తెలిపారు. ప్రధాని సంకల్పం నెరవేరాలంటే పిల్లను ధర్మ మార్గంలో నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని గ్రహించాలన్నారు. సంస్కృతి సాంప్రదాయాలకు పుట్టినిల్లు అయిన మన దేశ కీర్తి ప్రతిష్టలు చిన్నారుల చేతుల్లో ఉన్నాయన్నారు. విశ్వహిందు పరిషత్ అధ్యక్షులు రవిశంకర్ పట్నాయక్ మాట్లాడుతూ కాకినాడ, రాజమండ్రి, అమలాపురం సహా అన్ని ప్రధాన పట్టణాలు గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటి వరకు 18 ప్రఖండలు నిర్వహించమన్నారు. సుమారు 2 వేల 500 మంది విద్యార్థిని విద్యార్థులు ఈ పోటీలకు హాజరయ్యారని తెలిపారు. గ్రామీణ స్థాయి నుంచి పట్టణ నగర స్థాయి వరకు జరిగిన పోటీల విజేతలు ఈ నెల 14 జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని వివరించారు. అదే విధంగా ఈ నెల 25న విజయవాడ విశ్వహిందు పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర స్థాయి పోటీలు జరుగుతాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందు పరిషత్ జిల్లా సహ కార్యదర్శి బొడ్డు వెంకటదుర్గరవివర్మ, కోశాధ్యక్షులు జి ఉదయభానోజీరావు, చల్లా శ్రీకృష్ణవేణి, సునీత, గాబు శ్రీదేవి, పప్పు లక్ష్మణరావు, మన్నార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవాలపైనే దృష్టి

- మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం అవుతున్న ఎమ్మెల్యే వెనిగండ్ల
- పట్టణంలో కలసి ఉన్న ప్రాంతాలను కలుపుకొని ఎన్నికలు నిర్వహణ
- ఇప్పటికే వార్డు నాయకులతో మంతనాలు
- చైర్మన్ అభ్యర్థి ఎంపికలో గందరగోళం

**విశాలాంధ్ర - గుడివాడ :** 12 సంవతరాలుగా గుడివాడ పురపలక సంఘం (మున్సిపల్) ఎన్నికలు జరగకుండా వార్డులో ప్రజా ప్రతినిధుల లేకుండానే వైసిపి, టిడిపిలు పాలన కొనసాగించాయి. గతంలో టిడిపి 2019లో అధికారంలోకి వచ్చిన తరువాత జరగవలసిన ఎన్నికలు వాయిదా పడ్డాయి. 2021లో రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు జరిగినప్పటికి గుడివాడ మున్సిపల్ ఎన్నికలు జరగలేదు. దానికి ప్రధాన కారణం వైసిపి హయంలో 36వార్డులకు జరగవలసిన మున్సిపల్ సయమంలో 6 గ్రామలను వీలినం చేస్తు ఎన్నికలకు స్దిం అయ్యారు. దీనిపై అప్పటి టిడిపి ఇన్‌చార్జి నేటి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ,చైర్మన్ రావి వెంకటేశ్వరరావు నేతృత్తంలో టిడిపి నాయకులు దింట్యాల రాంబాబు, ముళ్ళపూడి రమేష్‌లు కోర్టును అశ్రయించారు. ఎన్నికల్లో వైసిపి కొన్ని వార్డులో అసంపూర్తిగా చేస్తు ఇష్టను సారంగా వార్డులు విభజించి లాభపడేలా చేయడం వల్ల ప్రజలకు పాలన సరిగా అందదని, గ్రామల వీలినం పేరుతో వైసిపి నాటకలు అడుతుందని కోర్టు నుండి ఎన్నికలు జరగకుండ కోర్టు నుండి స్టే తీసుకు వచ్చారు. అప్పటి రాష్ట్ర మంత్రి కొడాలి నాని కూడ దీనిపై స్పందించకుండ స్టేను వికేట్ చేయించలేదు. ఎన్నికలు జరిగితే ఖర్చు పెట్టుకోవసి వస్తుందని, పైగా కొంత మందికి చైర్మన్ పదవి ఇస్తామని చేప్పాడం, కొన్ని సంఘటనల వల్ల వాటిని వారికే కేటాయించలేక మున్సిపల్ ఎన్నికలకు కొడాలి నాని మొగు చూపలేదని వైసిపి నాయకులే చర్చికోవడం జరిగింది. తరువాత జరిగిన అంసెబ్లీ ఎన్నికల్లో కొడాలి నాని, ఎన్ఆర్ఐ వెనిగండ్ల రాము చేతిలో ఘరంగా ఓడిపోవడం, ఆ తరువాత అయన గుడివాడ నుండి వెళ్ళిపోవడం, అసుప్రతిలో అపరేషన్ చేయించుకోవడం, కేసు నమోదు అవడం జరిగిపోయ్యాయి. రాష్ట్ర ఎన్నికల సంఘం 2026లో మెదటి రెండు నెలలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు సిగ్నలు ఇవ్వడం జరిగింది. దీనికి సంబందించిన కేసు ఇంకా కోర్టులోనే ఉంది. అయితే ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కేసును వికేట్ చేయించి, 36 వార్డులకు పట్టణ శివారులో ఉన్న కొన్ని ప్రాంతాలను కలపుకుని ఎన్నికలకు వెళ్ళేందుకు సమయత్తం అవుతున్నట్లు వెనిగండ్ల విశాలాంధ్ర తెలిపారు. అయితే కోర్టులో కేసును వికేట్ చేయిస్తే 6నెలలో ఎన్నికలు నిర్వహించుకోవచ్చు అనేది టిడిపి వర్గల సమాచరం. గతంలో వైసిపి అవలంభించి విధంగా ఎక్కువ శాతం ఎకగ్రీవలు జరుగుతాయాని, వైసిపి ఎన్నికల్లో పోటి చేయదు అనే వాదన కూడ వినిపిస్తుంది, అయితే ఇటీవల వైసిపి రాష్ట్ర నాయకుడు, మాజీ మంత్రి అనుచరుడు దుక్కిపాటి శశిభూషన్ ఇప్పటికే గ్రామలలో పర్యటిస్తు, కర్యకర్తలను కలసుకుని పంచాయితీ, తరువాత జరిగే ఎన్నికల్లో వైసిపి సత్త చాటుందమాని చెబుతున్నటు విశ్వసనీయ సమాచారం. ముఖ్యంగా చైర్మన్ అభ్యర్థి విషయంలో కొంత గందరగోళం వినిపిస్తుంది. కొంత మంది బిసిలకు అంటు, మరీ కొంత మంది ఎస్‌సిలకు, లేదా జనరల్‌గా ఎవరైన పోటి చేయవచ్చు అనే ప్రచారం జరగుతుంది. ఈ ఎన్నికలను సమర్ధవంతం నిర్వహించి, అధికారపార్టీ మన్నలను పొందలనే అలోచనలతో ఎమ్మెల్యే వెనిగండ్ల ఉన్నట్లు సమాచరం. ఏది ఏమైనా గుడివాడలో మళ్ళి రాజకీయ వేడి ప్రారంభం అయే చూచనలు కనిపిస్తున్నాయి.

## రౌడీ షీటర్లకు ఎస్ఐ కౌన్సిలింగ్

**విశాలాంధ్ర-గుడివాడ :** రౌడీ షీటర్లు మంచి ప్రవర్తనతో ఉండి రౌడీషీట్ తొలగించుకోవలని రూరల్ ఎస్.ఐ చంటిబాబు అన్నారు. ఆదివారం స్థానిక తాలుకా పోలీసు స్టేషన్‌లో స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. గుడివాడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు, సస్పెక్ట్ షిటర్లలకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు.

## ఎమ్మెల్యే వర్లకు స్వాగతం పలికిన గోగం బృందం

**విశాలాంధ్ర-పెదపారుపూడి :** భూషణగూళ్ల గ్రామానికి పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా విచ్చేస్తున్న విషయం తెలుసుకున్న టిడిపి నాయకుడు గోగం రామారావు బృందం స్థానిక సచివాలయ సెంటర్లో మొదటగా స్వాగతం పలికారు. అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో గ్రామ సమస్యలపై దృష్టి సారించినట్లు గోగం ఆదివారం వివరించారు. ఈ కార్యక్రమంలో గోవాడ రాంబాబు, దొండపాటి ప్రవీణ్, గోగం వీరరాజు, దొండపాటి రాంబాబు, వంపుగల సుభోస్, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో వైసీపీ హవా

- ఎంపీటీసీలు వాక్ అవుట్
- తూతు మంత్రంగా సర్వసభ్య సమావేశం

**విశాలాంధ్ర - యు కొత్తపల్లి :** కూటమి ప్రభుత్వంలో వైసీపీ హవా కొనసాగుతుందని కూటమి ఎంపీటీసీలు ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కారే సుధా అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి అధికారులు, పలువురు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు. సమావేశం ప్రారంభం దశలోనే 2025, 26 సంబంధించిన బడ్జెట్ ఏ ఏ గ్రామాల్లో ఎంత ఖర్చు చేశారనే దానిపై పలువురు ఎంపీటీసీలు, ఎంపీడీవో లక్ష్మీరెడ్డిని నిలదీశారు. దీంతో వైసీపీ ఎంపీపీ భర్త కో ఆప్షన్ సభ్యుడు కారే శ్రీనివాస్, కూటమి ఎంపీటీసీలను ప్రతిఘటించడంతో ఎంపీడీవో వైసిపి నాయకులకు వత్తాసు పలుకుతున్నారని కూటమి ఎంపీటీసీలు వాకౌట్ చేయడంతో సర్వసభ్య సమావేశం తూతూ మంత్రంగా కొనసాగింది. ఈ సందర్భంగా కూటమి ఎంపీటీసీలు సమావేశానికి కావలసిన కోరం సభ్యులు సరిపోకపో వడంతో సమావేశం ఎలా నిర్వహిస్తారని కూటమి ఎంపీటీసీలు సమావేశం నుండి బయటకు వచ్చిన ఎంపీటీసీలు పత్రికా సమావేశం ఏర్పాటు చేసి మండలంలో చేస్తున్న పనులు పిఠాపురానికి చెందిన కాంట్రాక్టర్‌కు ఇచ్చి కమీషన్లు పొందుతున్నారని గ్రామాలలో వైసీపీకి చెందిన వ్యక్తులకే పనులు కల్పిస్తున్నారని తెలిపారు. కూటమికి చెందిన ఎంపీటీసీలను, ఎంపీడీవో పట్టించుకోకుండా ఎటువంటి సమాచారం, అందివ్వటం లేదని యు కొత్తపల్లి మండలంలో కూటమి ప్రభుత్వం ఉందో లేదో తెలియటం లేదని పిఠాపురం మార్కెట్ యాడ్ వైస్ చైర్మన్ గాది రాజబాబు ఆవేదన వ్యక్తం చేశారు.

**ఇంటర్ విద్యార్థులకు ఉపాధ్యాయులను కేటాయించండి :** ఉప్పాడలో కో ఎడ్యుకేషన్ కింద ఈ ఏడాది చేపట్టిన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయులు లేక ఇంటర్మీడియట్ విద్యార్థులకు విద్యా బోధన లేదని అమీనాబాద్ సర్పంచ్ నక్క మణికంఠ సర్వసభ్య సమావేశంలో ఎంఈఓ వేణుగోపాలకు విన్నత పత్రం అందించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్‌లో బోధన లేకపోవడం తన దృష్టిలో ఈ విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్తానని ఎంఈఓ బదులు ఇచ్చారు. ఇప్పటికే సంవత్సరం కాలం పూర్తయింది. పరీక్షల సమయాల్లో ఇంటర్మీడియట్ విద్యార్థులు ఏ విధంగా రాస్తారని సర్పంచ్ నిలదీశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు మాదిరెడ్డి దొరబాబు, చెట్టు బత్తిన సురేష్ కుమార్) నాని). ఎంపీటీసీలు దాకే నాగమల్లేశ్వరి, సత్తిబాబు, ఏపీవో కొండబాబు, ఏవో జోగిరాజు, ఎలక్ట్రికల్ ఏఈ ప్రసాద్, వేమగిరి రాంబాబు పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి డిజిటల్ పరికరాలు అందజేత

**విశాలాంధ్ర-కాకినాడ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పౌర గ్రంథాలయాలలో పాఠకులకు మెరుగైన గ్రంథాలయ సేవలను అందించాలనే లక్ష్యంతో డిజిటల్ గ్రంథాలయాలు ఏర్పాటు చేసే ప్రక్రియలో భాగంగా గౌరవ ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల అభివృద్ధి శాఖ మాత్యులు నారా లోకేష్ సూచనల ప్రకారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలోని కాకినాడ కుళాయి చెరువు పార్క్‌లో గల గాంధీ నగర్ శాఖ గ్రంథాలయానికి శిక్షణ ఫౌండేషన్ వారు సుమారు రూ.2 లక్షల విలువగల కంప్యూటర్లను, స్మార్ట్ టీవీ మరియు స్మార్ట్ ఫోన్‌లను అందజేశారు. శిక్షణ ఫౌండేషన్ వారు గాంధీనగర్ శాఖ గ్రంథాలయానికి అందజేసిన కంప్యూటర్‌లను, స్మార్ట్ టీవీ, ఉచిత వైఫై సౌకర్యాలను గ్రంథాలయ పనివేళలలో గ్రంథాలయ పాఠకులు, విద్యార్థులు ఉపయోగించుకుని వారికి కావలసిన సమాచారాన్ని, విజ్ఞానాన్ని పొందవల సిందిగా తెలియజేయుచున్నాను. ఈ సందర్భంగా కాకినాడ గాంధీనగర్ శాఖ గ్రంథాలయానికి కంప్యూటర్లను, స్మార్ట్ టీవీ మరియు స్మార్ట్ ఫోన్, ఉచిత వైఫై సౌకర్యాలను అందించినందుకు గాను గౌరవ మంత్రివర్యులకు, పౌరగ్రంధాలయ శాఖ సంచాలకులు ఎ కృష్ణమోహన్‌కి, శిక్షణ ఫౌండేషన్ వారికి, జిల్లా గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇంచార్జ్‌కి, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శికి కృతజ్ఞతలు తెలియజేయుచున్నాం.

## తోటి విద్యార్థికి ఆర్థిక చేయూత

**విశాలాంధ్ర-పెద్దాపురం :** అనారోగ్యంతో బాధ పడుతున్న తోటి విద్యార్థికి సహచర విద్యార్థులు, ఆ పాఠశాల యాజమాన్యం తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. మండలంలోని దివిలి లిఖిత పబ్లిక్ స్కూల్‌లో ఒకటవ తరగతి చదువుతున్న రాజుపాలెంకి చెందిన ఎస్ శ్రీహర్ష హార్ట్‌లో సమస్యతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరారు. ఆ కుటుంబ సభ్యులకి విద్యార్థికి అండగ నిలవాలని పాఠశాల చైర్మన్ బండి వీర ప్రసాద్ సూచనతో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు చెయ్ చేయి కలిపి లక్ష రూపాయలు విరాళం సేకరించి విద్యార్థి శ్రీ హర్ష తల్లి దండ్రులుకి అందజేశారు. ఆ కుటుంబానికి అండగా నిలిచి, ఈ మంచి కార్యక్రమంలో భాగస్వామ్యులైన ప్రతి ఒక్కరికి యాజమాన్యంకు ఆ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## మారనున్న గన్నవరం రూపు రేఖలు : యార్లగడ్డ

**విశాలాంధ్ర గన్నవరం :** ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కృషితో గాంధీబొమ్మసెంటర్ నుంచి ఆగిరిపల్లిరోడ్డు వరకు డ్రైనేజీ నిర్మాణం పనులు ఆదివారం వేగంగా జరుగుతున్నాయి. గన్నవరం రూపురేఖలు మారుతున్న దృఢ సంకల్పంతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని యార్లగడ్డ అన్నారు. పలు గ్రామాల్లో కాలనీలు ఇప్పటికీ డ్రైనేజీ నిర్మాణం లేకపోవడం దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు.

## ఉద్యోగికి ప్రజా సమస్యలే ముఖ్యం

**విశాలాంధ్ర - పమిడిముక్కల:** ప్రతి ఉద్యోగి ప్రజా సమస్యల పట్ల మంచి అవగాహనతో ఉంటే అందరూ ఆ ఉద్యోగిని ఆదరిస్తారని తాడంకి సర్పంచ్ జంపాన ధనలక్ష్మి అన్నారు. సోమవారం తాడంకి సచివాలయంలో గ్రేడ్ 1 కార్యదర్శిగా పనిచేస్తున్న ఇస్లావత్ భవాని కి పదోన్నతి పొందారని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవానీకి డిప్యూటీ ఎంపిడిఓ గా తిరువూరు నియోజవర్గంలోని ఏ కొండూరు బదిలీపై వెళ్తున్నారని తెలిపారు .ప్రజలు సచివాలయం సిబ్బంది అందరూ భవాని ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి కార్యదర్శి నాగుల్ మీరా యుఎఫ్ఆర్టిఐ రాష్ట్ర కో కన్వీనర్ జంపాన శ్రీనివాస్ గౌడ బి జోగేశ్వరరావు మరీదు సాంబశివరావు సాకే రాములమ్మ పాల్గొన్నారు.

## అమ్మవారికి కాగిత దంపతుల పట్టు వస్త్రాలు

**విశాలాంధ్ర-పెడన :** పెడన పట్టణంలో వేంచేసి ఉన్న పైడమ్మ తల్లి అమ్మవారికి పెడన నియోజవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ శిరీష దంపతులు సతీసమేతంగా అమ్మవారిని దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ కార్యనిర్మాణ అధికారి గోవాడ వెంకటకృష్ణారావు ధర్మకర్తల మండలి సభ్యులు ఎమ్మెల్యే దంపతులకు పూర్ణకుంభ స్వాగతంతో పలికి ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని వివరించారు. అమ్మవారి చల్లని దీవెనలు నియోజకవర్గ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని ఆయన కోరారు. జాతర మహోత్సవాలు ఆదివారం నాలుగో రోజుకు చేరుకోవడంతో సిడిబండ్ల సందడితో ఆలయ ప్రాంగణమంతా కోలాహలంగా మారింది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కుబడు లు తీర్చుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో పెడన జడ్పిటిసి అర్జా వెంకట్ నగేష్, టిడిపి అధ్యక్షుడు యక్కల. శ్యామలయ్య, చందన. నారాయణ రావు, వెలికట్ల ప్రసాద్, పరసా జితేంద్ర, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి జాతర మహోత్సవాలపై డీఎస్పీ సమీక్ష

**విశాలాంధ్ర-పెడన :** పట్టణంలో వేం చేసి ఉన్న పైడమ్మ అమ్మవారి జాతర మహోత్సవాళ సందర్భంగా 9 వ రోజు శిడిబళ్ళు ఏర్పాటు చేసే నిర్వాహకులతో మచిలీపట్నం డి.ఎస్.పి చప్పిడి.రాజా ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. 12 వ తేదిన జరిగే జాతర ఉత్సవాలలో ఎటు వంటి అల్లర్లు జరగకుండా పోలీసులకు సహకరించాలని నిర్వాహకులకు సూచించారు. 12 వ తేది జాతర మహోత్సవాలకు 250 మంది పోలీస్ సిబ్బంది, డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తామని చప్పిడి రాజా స్పష్టం చేశారు.


### ప్రకటన

నేను అనగా పిరముళ్ళు దమయంతి, చంద్రరావు, గోవిందమ్మ దంపతులకు ది. 10-09-1984న జన్మించితిని. ది. 2-6-2004 గరికిన సత్తిబాబు గారితో వివాహం జరిగింది. వివాహ సమయంలో జాతకరీత్యా గరికిన అనితగా మార్చి వివాహం చేశారు. పై విషయములు అన్నియు యదార్ధములు అని పరిగణించి నా పేరు మార్పుకు అవసరమగు ఎసగ్జిరీ-2 ఇప్పించవలసిందిగా అధికారుల వారిని కోరుచున్నాను.

గరికిన అనిత, భర్త గరికిన సత్తిబాబు,
దానవాయిపేట గ్రామం,
తొండంగి మండలం, కాకినాడజిల్లా.

# సీతారామాలయ నిర్మాణానికి విరాళం

**విశాలాంధ్ర-అమలాపురం రూరల్ :** బండారులంక పరిధిలోని మట్టపర్తి వారి పాలెంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతా రామాలయం ఆలయ నిర్మాణానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మండపేట, ముమ్మిడివరం నియోజకవర్గాల పరిశీలకులు చెల్లుబోయిన శ్రీనివాసరావు రూ.10,116 విరాళం అందజేశారు. ఈమేరకు దేవాలయ కమిటీ సభ్యులకు శనివారం ఆయన స్వగృహంలో కుటుంబ సభ్యులు, సన్నిహితులతో కలిసి నగదును అందజేశారు.

## ఆదిత్యకు సత్కారం

**విశాలాంధ్ర - మామిడికుదురు :** వైసీపీకి పూర్వ వైభవంగా తీసుకు వచ్చే దిశగా కృషి చేస్తామని పార్టీ రాష్ట్ర కార్యదర్శి కటకంశెట్టి ఆదిత్య పేర్కొన్నారు. యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలను సమీకరించి పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతా మన్నారు. మామిడికుదురులో ఆదివారం జరిగిన సమావేశంలో పలువురు పార్టీ నేతలు అతన్ని సన్మానించారు. శాలువాలు కప్పి, పుష్ప గుచ్చాలతో సత్కరించారు. పార్టీ అధ్య క్షులు, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యా రావు ఆదేశాలకు అనుగుణంగా పార్టీ కోసం కష్టపడి పని చేస్తానన్నారు. కార్యక్రమంలో పార్టీ నేతలు తులా గోపాలకృష్ణ, బొరుసు నర్సింహమూర్తి, యేడిద లక్ష్మణరావు, కొమ్ముల శ్రీనివాస్, గోగి రామ్మూర్తి, షేక్ ఫీర్ సాహెబ్ పాల్గొన్నారు.

## డాక్టర్ రవి కుమార్‌కు ఉత్తమ ఫిజియోథెరఫిస్ట్ అవార్డు

**విశాలాంధ్ర-రాజోలు :** మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన ఫిజియోథెరఫీ డాక్టర్ సాదదాసు రవి కుమార్‌కు ఉత్తమ ఫిజియోథెరపీస్ట్ అవార్డును అందుకున్నారు. ఈ సంద ర్భంగా ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అమలా పురంలోని కిమ్స్ ఆద్వర్యంలో నిర్వహించిన ఎస్‌పిఆర్‌సిసి (సదరన్ ఫిజియో వార్షిక పరిశోధన మరియు సాంస్కృతిక సమావేశం)లో ఉత్తమ వైద్యుడుగా తనను గుర్తించి అవార్డు ఇవ్వడం తనపై మరింత భాద్యతను పెంచిందని ఆయన అన్నారు. గత 15 ఎళ్లుగా రాజోలులో రవి ఫిజియోథెరఫి సెంటర్ ద్వారా వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## పార్టీలకు అతీతంగా తరలి రావాలి

– మాజీ సర్పంచ్ ఎం సత్యనారాయణ

**విశాలాంధ్ర - అమలాపురం రూరల్ :** ఈనెల 13వ తేదీన అమలాపురం రూరల్ మండలం రోళ్ళపాలెం జాతీయ రహదారిలో జరగబోవు మాలల ఆత్మీయ కలయికకు జిల్లా నలుమూలల నుంచి మాలల పెద్దలు, యువత మహిళలు అందరూ పెద్ద ఎత్తున తరలి రావాలని అమలాపురం రూరల్ మండలం సాకుర్రు మాజీ సర్పంచ్, ఎస్సీ నాయకుడు ములపర్తి సత్యనారాయణ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నో ఏళ్లుగా మాలల పై దాడులు జరుగుతున్నాయని, అదేవిధంగా అణచివేత గురవుతూ ఎన్నో ఇబ్బందులకు మాలలు గురవుతున్నారని, వీటిని తిప్పి కొట్టాలంటే మాలలు ఐక్యత ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా రాజకీయ పార్టీలను ప్రక్కన మాలల ఐక్యత అవసరం ఉందని అన్నారు. అదేవిధంగా రాజకీయ పార్టీలను ప్రక్కన పెట్టి జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున పెద్దలు, మహిళలు, యువత తరలి వచ్చి ఆత్మీయ కలయికను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## వీరేశ్వర అన్నదాన ట్రస్ట్ విరాళం

**విశాలాంధ్ర-ఐపోలవరం :** మురమళ్ళ గ్రామంలో నిత్య కల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న, మురమళ్ల శ్రీ వీరే శ్వర స్వామి వారి నిత్యాన్నదాన ట్రస్ట్‌కి ఆదివారం భక్తుడు విరాళం అందించారు. వివరాలు ప్రకారం కాకినాడకు చెందిన కోట ప్రసన్న కుమార్ దంపతులు రూ.10 వేలు వీరేశ్వర అన్నదాన ట్రస్ట్‌కి అందజేశారు. ఈ సందర్భంగా దాత కు అర్చకులు ప్రత్యేక దర్శనం అందించారు. శేష వస్త్రం, స్వామి వారి చిత్రపటం, ప్రసాదం అందించి సత్కరించారు. దాతను చైర్మన్ దాట్ల రామకృష్ణం రాజు, సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి వి సత్యనారాయణ అభినందించారు.

## కోనేరులో కారు బోల్తా

**విశాలాంధ్ర-లింగపాలెం:** ధర్మాజీగూడెంలో ఆదివారం తెల్లవారుజామున ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న కోనేరులో చిన్న కారు ప్రమాదవశాత్తు పడిపోయింది. చిన్న కారు టైరు ఒక్కసారిగా పేలటంతో కారు బోల్తా కొట్టి కోనేరులో పడిందని కారులో ప్రయాణిస్తున్న వారు తెలిపారు. ఈ సమయంలో కారులో ఉన్న నలుగురు కోనేరులో పడిన కారు అద్దాలను పగలగొట్టి వెలుపలకు వచ్చారు. అదృష్ట వశాత్తు ఎవరికి ఎటు వంటి ప్రమాదం జరగకపోవడంతో కారులో ఉన్నవారు, బంధు వులు ఊపిరి పీల్చుకున్నారు. కోనేరులో పడిన కారుని వెలు పలకు తీశారు. ఈ సంఘటనపై కారులో ఉన్న బాధితులు పోలీసులకు సమాచారం అందించారు. ధర్మాజీగూడెనికి చెందిన వీరు నూజివీడు నుంచి వస్తుండగా ఈసంఘటన చోటు చేసుకుంది.

విశాలాంధ్ర

డా॥ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

# రాఘవులు కృషి భావితరాలకు ఆదర్శం

**విశాలాంధ్ర - అమలాపురం :** కార్మిక, కర్షక లోకం ప్రయోజనాల కోసం జీవితాంతం పోరాటం చేసిన సీపీఐ నాయకులు, కార్మిక నేత వీరరాఘవులు చిరస్మరణీయుడని సీపీఐ జిల్లా కార్యదర్శి దేవ రాజేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. పి గన్నవరం మండలం ఎస్‌పీయూ శాఖ అధ్యక్షు రాలు కె సత్యవేణి అధ్యక్షతన గడియారం స్తంభం సెంటర్ వద్ద జరిగిన కె వీరరాఘవులు 15వ వర్ధంతి సభకు రాజేంద్రప్రసాద్ ముఖ్య అతి థిగా హాజరై ప్రసంగించారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం రాఘవులు చేసిన కృషి భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుంద న్నారు. ఏఐటీయూసీ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు కె సత్తి బాబు మాట్లాడుతూ, కార్మికరంగ సంక్షేమం కోసం గతంలో సాధించు కున్న ఉత్తర్వులను ప్రస్తుత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తుంగలోకి తొక్కి, కార్మిక రంగం హక్కులను కాలరాయటం శోచనీ యం అన్నారు. వీరరాఘవులు ఆశయాలను ప్రస్తుత కార్మిక నాయకులు ఆదర్శంగా తీసుకుని ఉద్యమించాలని కోరారు. కుంపట్ల వరుణ బాబు ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి, రాష్ట్రోపాధ్యయ సంఘం రాష్ట్ర నాయకులు ఎన్ శివప్రసాద్, సర్‌సీవీ రామన్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ రవణం వేణు గోపాలరావు, ఆర్టీసీ కండక్టర్ అసోసియేషన్ కార్యదర్శి కొరసాల లక్ష్మణరావు, ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ వాసంశెట్టి సత్తిరాజు, టి గోపి సిఐటియు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జాయింట్ సెక్రెటరీ మల్లారపు సత్యనారాయణ, సీపీఐ మండల కార్యదర్శి కాళభీమరాజు, సీపీఐ ఉప్పుల గుప్తం మండల కార్యవర్గ సభ్యులు కామిశెట్టి నాగబాబు, దళిత హకుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి మోకా శ్రీనివాసరావు, కెవివి సత్యనారాయణ, ఎస్టీయూ నాయకులు తదితరులు మాట్లాడారు.

# నేటి నుంచి రెవెన్యూ గ్రామ సదస్సులు

**విశాలాంధ్ర- పాలకోడేరు:** పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ వారి ఆదేశానుసారం రీ సర్వే పూర్తికాబడిన గ్రామాల నందు ఈనెల 8 నుంచి 16 వరకు గ్రామస్థాయిలో భూములకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించేందుకు గ్రామ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మండల తహసిల్దార్ ఎం. రఘు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ యొక్క సదస్సులలో రెవెన్యూ సమస్యలు ఉన్న వ్యక్తులందరి నుంచి అర్జీలు స్వీకరించి వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. షెడ్యూల్ ప్రకారం గ్రామాల వారీగా 8న గోరగనమూడి సచివాలయం వద్ద మధ్యాహ్నం రెండున్నర నుంచి ఐదు గంటల వరకు తొమ్మిదిన కెన్నాడా అగ్రహారం గ్రామ సచివాలయం వద్ద మధ్యాహ్నం రెండున్నర నుంచి ఐదు గంటల వరకు, పదవ తేదీన ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు గరగపర్రు, మధ్యాహ్నం 2:30 నుంచి 5 గంటల వరకు గొల్లలకోడేరు గ్రామ సచివాలయం వద్ద, 11వ తేదీన ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కోరుకొల్లు, మధ్యాహ్నం 2:30 నుంచి 5 గంటల వరకు మైప గ్రామ సచివాలయం వద్ద, 12వ తేదీన ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మోగల్లు, మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పాలకోడేరు గ్రామ సచివాలయం వద్ద, 15వ తేదీ మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు వేంద్ర గ్రామ సచివాలయం వద్ద, 16వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 వరకు కొండి 16వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 వరకు కొండేపాడు, మధ్యాహ్నం నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు వేంద్ర అగ్రహారం గ్రామ సచివాలయం వద్ద, 17వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విస్సాకోడేరు గ్రామ సచివాలయం వద్ద గ్రామ సదస్సులు జరుగుతాయని దీనికి సంబంధించి ఆయా గ్రామాల వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు, వీఆర్ఏలు గ్రామాలలోని రైతులకు, ప్రజా ప్రతినిధులకు 24 గంటల ముందుగా టామ్ టామ్ ద్వారా తెలియజేయాలని, అందుబాటులో లేని రైతులకు ఫోన్ల ద్వారా సమాచారాన్ని అందించాలని ఆదేశాలు జారీ చేశారు.

# చిన్నారులకు ఎమ్మెల్యే ఆశీర్వాదం

**విశాలాంధ్ర - జీలుగుమిల్లి:** బర్రింకలపాడు ఉదయ భాస్కర్ కాలనీకి చెందిన పేరా బత్తుల గంగాధరరావు కుమార్తె ఓనిల కార్యక్రమానికి ఆదివారం హాజరై ఆశీర్వదించిన పోలవరం ఎమ్మెల్యే సిరి బాలరాజు. అదేవిధంగా పోలవరం మండలం నూతన గూడెం గ్రామానికి చెందిన సిద్దన రాంబాబు కుమార్తె ఓణీల ఫంక్షన్ కి కూడా హాజరయ్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, కోలా మధు ,కోలాధర్మరాజు, పసుపులేటి ప్రసాదు, పోలవరం మండల అధ్యక్షులు గుణపర్తి చిన్న, అయ్యప్ప, రాజు ,సీతయ్య, రాము, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కాఫీ మాస్టర్ ఏసు కుటుంబానికి సాయం

**విశాలాంధ్ర -భీమవరం:** సమాజ సేవ చేయడం సామాజిక బాధ్యతని, తోటివారికి సహకారం అందించడం ఎంతోమందికి స్పూర్తిదాయకమని మార్నింగ్ కాఫీ క్లబ్ కన్వీనర్ బొండా రాంబాబు, కో కన్వీనర్ ఓలేటి శ్రీనివాస్ గుప్తా, పిఆర్వో భట్టిప్రోలు శ్రీనివాసరావు, కారుమూరి సత్యనారాయణ మూర్తి , గుండు సుమూర్తి అన్నారు. కాఫీ మాస్టర్ ఏసు కుటుంబ సభ్యులకు మార్నింగ్ కాఫీ క్లబ్ అధ్వర్యంలో కొత్త శ్రీను సహకారంతో 78 కేజీల బియ్యం, కిరణా సరుకులు, సభ్యుల సహకారంతో రూ 38 వేలు ఆర్థిక సహకారాన్ని అందించారు. వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం మానవత్వమని, ఇటువంటి సేవా కార్యక్రమాలకు దాతలు స్పందించి ముందుకు రావడం గొప్ప విశేషమని అన్నారు. కొత్త శ్రీను మాట్లాడుతూ వారి పిల్లలను చదువు నిమిత్తం పూర్తిగా సహకరించి చదివిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు కోట్ల నాని, చవ్వా భామ కృష్ణమూర్తి, బంగారు రాము, కారుమూరి కిరణ్,సకల కుమార్, పులవర్తి రామకృష్ణ, గాదె నాగేశ్వరావు, బొండడ సుబ్బారావు, బొండా హనుమంతరావు, గుండు సుదీర్, కురిశెట్టి శ్రీనివాస అప్పారావు, సభ్యులు పాల్గొన్నారు.

## ముగిసిన షష్ఠి మహోత్సవాలు

**విశాలాంధ్ర- ముదినేపల్లి :** మండలంలోని సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్లో వేంచేసియున్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి షష్ఠి కళ్యాణ మహోత్సవాలు అఖండ అన్న సమారాధనతో ముగిసాయి. ఈ అన్న సమారాధన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ ను ఆలయ సహాయ కమిషనర్ రుద్రరాజు గంగా శ్రీదేవి , ఉత్సవ కమిటీ సభ్యులు బొంగు రవికుమార్ , ఆలయ అర్చకులు వేదమంత్రాలు , మంగళ వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు.శ్రీ స్వామివారికి విశేష పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మహా అన్న సమారాధనను ప్రారంభించి భక్తులకు వడ్డన చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి కన్వీనర్ వీరమల్లు నరసింహారావు, శ్రీహరిపురం సర్పంచ్ పరసా విశ్వేశ్వరరావు, రాష్ట్ర రైతు నాయకులు చలసాని జగన్ మోహన్ రావు, నాయకులు వీరంకి వెంకటేశ్వరరావు, కొత్తూరు విఠల్, కోడూరు శేషుబాబు, ఏఎన్‌బాబు, వడ్లాని ఆంజనేయులు, పరసా ఏడుకొండలు , ఉత్సవ కమిటీ సభ్యులు ఉప్పలపాటి విమల, వడ్లమాని నాగలలిత , నీలం శివరమేష్, పరసా కృష్ణ, బురుబోయిన సోవమ్మ, కొట్టి సుబ్బ లక్ష్మి, దగాని నాగలక్ష్మి , బెజవాడ నాగవెంకటరాధాకృష్ణ , భట్టిప్రోలు నాగశిరీష, శొంఠి నాగకొండ, ఎన్డీఏ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

**విశాలాంధ్ర-దెందులూరు:** గ్రామీణ ప్రాంతాల్లో నెరవేస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని దెందులూరు ఎమ్మెల్యే చింతామనేని ప్రభాకర్ అన్నారు. ఆదివారం గాయకుడు గ్రామంలోని శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయ ఆవరణలో గాలాయగూడెం సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు పూజారి వెంకటరత్నం నాయుడు ఆధ్వర్యంలో ఏలూరు హేలాపురి లైన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రారంభించారు.వైద్యులు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించి మందులు అందజేశారు.గాలాయగూడెం గ్రామం తో పాటు శివారు గ్రామాల ప్రజలు, రోగులు ఈ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షుడు పూజారి వెంకటరత్నం నాయుడు కోరారు. ఈ వై డి శిబిరంలో గుండె, చర్మ వ్యాధులు, బిపి షుగర్ తదితర వ్యాధులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని అందరూ సద్విని చేసుకోవాలని బ్యాంక్ అధ్యక్షులు వెంకటరత్నం నాయుడు కోరారు.

# చంద్రకుమార్‌కు ఎస్టీయూ ఘన సన్మానం

**విశాలాంధ్ర - అమలాపురం రూరల్ :** శ్రీ వైవిఎస్, బిఆర్ఎం పాలిటెక్నిక్ కళాశాల ముక్తేశ్వరంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్టీయూ 79వ వార్షిక కౌన్సిల్ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల పాలగుమ్మిలో పార్ట్ టైం ఇనస్ట్రక్టర్ ఆర్ట్ ఎడ్యుకేషన్‌గా పనిచేస్తున్న పోలిశెట్టి నరసింహ చంద్రకుమార్‌ను స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ చేతుల మీదుగా జిల్లా అవార్డు అందుకున్నందుకు ఆదివారం కౌన్సిల్ సమావేశంలో పూలతో అద్భుతమైన ఎస్టీయూ లోగో వేసినందుకు ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు పోతంశెట్టి దొరబాబు, పల్లం రాజు, ఇతర ఎస్టీయూ జిల్లా నాయకులు, మండల నాయకుల చేతుల మీదుగా అవార్డును అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చెత్తకు నిప్పుతో ప్రజలకు ఇక్కట్లు

**విశాలాంధ్ర - రాజోలు :** గత రెండు వారాలుగా రాజోలు పట్టణంలో చెత్త సమస్య తీవ్రమైంది. వీధుల్లో ఎక్కడబడితే అక్కడ చెత్త కుప్పలు పేరుకుపోవడంతో పారిశుధ్య కార్మికులు వాటిని అంటిం చడంతో విపరీతమైన పొగ వ్యాపించి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నారు. రాజోలు గ్రామాన్ని చాలా సంవత్స రాలుగా పట్టి పీడిస్తున్న సమస్య డంపింగ్ యార్డ్. డంపింగ్ యార్డ్ లేకపోవడంతో రాజోలు గ్రామంలో పారిశుధ్య కార్మికులు సేకరించిన చెత్త వశిష్ఠ గోదావరి ఏటిగట్టుపై వేసేవారు. ఏటిగట్టు రక్షణ గోడ నిర్మాణ పనులు చేస్తున్న కారణంగా రెండు వారాలుగా చెత్త వ్యర్థాలు వేయకుండా హెడ్ వర్క్స్ అధికారులు నిలిపి వేశారు. చెత్త వేసేందుకు చోటు లేక పంచాయతీ అధికారులు సమక్షంలో పారిశుధ్య కార్మికులు ఏ వీధిలో చెత్త ఆవీధిలోనే దగ్ధం చేస్తున్నారు. దీంతో చెత్త కుప్పల నుండి వచ్చే మంటలు బోగి మంటలను తలపిస్తున్నాయి. రాజోలు నియోజక వర్గ ప్రధాన కేంద్రం కావడ ంతో పాఠశాలలు, ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాలు, ఆసుపత్రిలతో నిత్యం రద్దీగా ఉండే పంచాయతీ వీధి, కోర్టు వీధి, బ్యాంక్ రోడ్డులలో చెత్త కుప్పలు అంటించడంతో స్థానిక ప్రజలతో పాటు వివిధ పనులపై ఇతర ప్రాంతాల నుండి వచ్చే వారు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇదే పరిస్థితి మరి కొన్ని రోజుల పాటు కొనసాగితే వ్యర్థాల నుండి వచ్చే పొగ వల్ల కంటికి సంబధించిన వ్యాధులతో పాటు, శ్వాసకోస వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తక్షణమే దృష్టి సారించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## గ్రామాల్లో డాక్టర్లు లేక పాడి రైతులు ఇక్కట్లు

**విశాలాంధ్ర-ఐ పోలవరం :** గోదావరి నదితీరాన ఐలాండ్ పోలవరంగా పేరుగాంచిన ఐ పోలవరం మండలంలో ఒక్కరే పశువుల డాక్టర్ ఉన్నారంటా! పాడి పంటలకు పేరు గాంచిన మండలంలో పశువులకు సుస్తీ చేస్తే అక్కునచేర్చుకుని ఆదుకునే డాక్టర్ లేకపోవడంతో రైతులు లబోదిభోమంటున్నారు. మండలంలో ముఖ్యమైన ప్రాం తాల్లోగల కేశనకుర్రు, గుత్తేనదీవి, ఐ పోలవరం గ్రామాల్లో డాక్టర్లు లేక పాడిరైతులు ఇబ్బందిపడుతున్నారు. మండలంలో ఎదురులంక గ్రామంలోనే పశువుల డాక్టర్ ఉన్నారు. దీంతో పశువులకు అనుకోని అనారోగ్యం వస్తే డాక్టర్ కోసం ఎదురుచూపులు తప్పడం లేదు. దీనికితోడు మండలంలో ఒకే ఒక్కడుగా సేవలు చేస్తున్న పశువుల డాక్టర్ ప్రవీణ్ ఐ పోలవరం మండలంతో పాటు, ముమ్మిడివరం మండలం ఇంచార్జిగా ఇయనే సేవలు అందిస్తు న్నారు. ముమ్మిడివరం మండలంలో ఎక్కువశాతం కొత్తలంక గ్రామంలోనే రాత్రనకా పగలనకా రైతులు కష్టాలను దృష్టిలో పెట్టుకుని తమ సహాయసిబ్బంది, గోపాలమిత్రా బృందాలతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తున్నారని మండల రైతులు చెపుతున్నారు. డాక్టర్ల కొరతతో ఐ పోలవరం మండలంలో సిబ్బంది సహాయంతోనే రైతులు నుండి ఎక్కడ ఇబ్బందులు రాకుండా పనిచేస్తున్నట్లు తెలియచేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు చొరవ తీసుకుని డాక్టర్లు కొరతను దృష్టిలో పెట్టుకుని, వెంటనే మండలంలో డాక్టర్ల ఖాళీలను భర్తీచేయాలనీ రైతులు వాపోతున్నారు.

## కాలువలోకి దూసుకెళ్లిన కారు

**విశాలాంధ్ర - రాజోలు :** మండలంలోని కడలి గమళ్ళపాలెం గ్రామంలో ఆదివారం తెల్లవారు జామున జరిగిన కారు ప్రమాదంలో ములికిపల్లి గ్రామానికి చెందిన కలిగితి శ్యామ్ తేజ (20)అనే యువకుడు మృతి చెందాడు. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం కలిగితి శ్యామ్ తేజ అదే గ్రామానికి చెందిన మువ్వల పవన్ అనే స్నేహితుని కారులో శనివారం సాయంత్రం గన్నవరంలో జరిగిన ఒక ఫంక్షన్‌కు వెళ్లి రాత్రి 11 గంటల సమయంలో ఇంటికి తిరిగి వస్తూ తాటిపాక సెంటర్లో ఒక హోటల్‌లో భోజనం చేసారు. అక్కడి నుండి ములికిపల్లి ఇంటికి వెళ్ళే సమయంలో శ్యామ్ తేజ కారు డ్రైవింగ్ చేశాడు. కడలి సెంటర్‌లో పవన్ వాటర్ బాటిల్ కొనేందుకు కారులో నుండి క్రిందకు దిగగా శ్యామ్ తేజ అతి వేగంగా కారు వేసుకుని ముందుకు వెళ్లి పోయాడాడు. గమళ్ళపాలెం వద్ద కారు చెట్టును ఢీకొనడంతో కారు బోల్తాపడి పంట కాలువలోకి దూసుకువెళ్లింది. కారు ఉన్న శ్యామ్ తేజ ఊపిరి ఆడక అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుని సోదరుడు కలిగితి నాగేంద్ర బాబు ఫిర్యాదు మేరకు రాజోలు ఎస్ఐ బి రాజేష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు వైసీపీ విస్తృత సమావేశం



**విశాలాంధ్ర - నిడమర్రు:** వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఉంగుటూరు నియోజకవర్గ స్థాయి సమా వేశం సోమవారం సాయంత్రం 3-30 గంటలకు జరుగుతదని రాష్ట్ర వైఎస్ఆర్ పార్టీ పిఏసి సభ్యులు, ఉంగుటూరు మాజీ శాసనసభ్యులు పుప్పాల శ్రీని వాసరావు (వాసుబాబు) అన్నారు. ఈ సమావేశం నిడమర్రు మండలం వైసీపీ పార్టీ బువ్వనపల్లి క్యాంప్ కార్యాలయంలో జరుగుతు ందని తెలి పారు. ముఖ్య అతిథిగా జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు హాజరవుతారని తెలిపారు.కావున ఈ కార్యక్రమానికి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,అభిమానులు సకాలంలో హాజరు కావాల్సిందిగా ఆయన కోరారు.

## విభిన్నప్రతిభావంతునికి ఈ - ట్రై సైకిల్ అందజేత

**విశాలాంధ్ర- పెదవేగి:** అర్హత కలిగిన విభిన్న ప్రతిభావంతులకు పెన్షన్ అందించడంతో పాటు వారి సంక్షేమానికి సైతం కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తుందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.దుగ్గిరాల లోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించి వాటిని పరిశీలించి, తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అనంతరం పెదవేగి మండలం కొప్పాక గ్రామానికి చెందిన పరశా మంగయ్య అనే విభిన్న ప్రతిభావంతునికి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఈ- ట్రై సైకిల్ ను అందచేశారు. ఈ సందర్భంగా తనపై ఎంతో ఆప్యాయత చూపిన చింతమనేని ప్రభాకర్ కి పరాసా మంగయ్య ఆత్మీయ కృతజ్ఞతలు తెలిపారు.